# ప్రజల ఆగ్రహంతో.... కాంగ్రెస్ పతనం తప్పదు!

....బళ్లారి చలో పాదయాత్ర ముగింపు సభలో....బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి వై విజయేంద్ర ఆరోపణ.




సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

శుక్రవారం 11 సెప్టెంబర్ 2026


# కరువు ప్రాంతాలకు.... నీళ్లు ఇస్తేనే నాకు హ్యాపీహ్యాపీ..!!



....ఆలోచనలతో పాటు... అమలూ ఉండాలి

....వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర

...రియాక్టివ్ నుంచి ప్రో యాక్టివ్ దిశగా అధికారులు పనిచేయాలి

....జిల్లాకు 25, నియోజకవర్గానికి 10-15 ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి

....మభ్యపెట్టే విధంగా కాదు... వాస్తవ నివేదికలు కావాలి

....కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి

.....8వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.

....సాగునీటి రంగంలో విశేష కృషి చేసి వాటర్ మ్యాన్‌గా నిలిచిన సీఎం చంద్రబాబుకు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో స్టాండింగ్ ఓవేషన్





**అనంతపురం డెస్క్ (అమరావతి), సెప్టెంబర్ 10 సీమ వార్త.**

శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్స్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక నుంచి తప్పనిసరి కావాలన్నారు. ఓనర్షిప్ తీసుకోగలిగితేనే... లీడర్షిప్ ఇవ్వగలరంటూ అంటూ మంత్రులకు, అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."27 నెలల్లో అనేక వ్యవస్థాగత మార్పులు చేశాం. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. 28 కొత్త పాలసీలతో అవకాశాలను అన్ లాక్ చేశాం. రియాక్టివ్ గవర్నెన్స్ నుంచి ప్రో యాక్టీవ్ గవర్నెన్స్‌కు వెళ్లాలి. ఫైల్ పెండింగ్ అంటే అభివృద్ధి పెండింగే. ఫిర్యాదు పెండింగ్ అంటే ప్రజలకు న్యాయం పెండింగ్. విజన్ ఉన్నా.. దాన్ని అమలు చేయకుంటే... అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి. ఇప్పుడు కాలం మారింది... పనిచేస్తేనే సరిపోదు.. ఫేక్ ప్రచారాలకు కౌంటర్ కూడా ఇవ్వాలి. ఫేక్ ప్రచారం చేస్తుంటే లీడ్ తీసుకుని రియాక్ట్ అవ్వాలి. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు...వాస్తవాలు చెప్పాలి. రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొత్తంగా 12 గంటలు - మిగతా 3లో

# ప్రతిభకు అద్భుత వేదిక అనంత..!!

**అనంతలో... నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ పోటీలు.**

**అనంతపురంలోని ఆర్ డి టి స్టేడియంలో ప్రారంభం.**

**15 రాష్ట్రాల జట్లు, 4 గ్రూపులుగా పోటీలకు రెడీ.**





**అనంతపురం సెప్టెంబర్ 10 సీమ వార్త.** అనంతపురంలో డాక్టర్ తాలిమెరన్ ఆవో జూనియర్ గర్ల్స్ నేషనల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్: యువ ప్రతిభకు అద్భుతమైన వేదిక డాక్టర్ తాలిమెరన్ ఆవో జూనియర్ గర్ల్స్ (అండర్-19) నేషనల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ భారతదేశంలోని అగ్రగామి ఫుట్బాల్ టోర్నమెంట్లలో ఒకటిగా నిలిచింది. ప్రసిద్ధ వైద్యుడు మరియు స్వతంత్ర భారతదేశపు మొదటి ఒలింపిక్ ఫుట్బాల్ కెప్టెన్ అయిన డాక్టర్ తాలిమెరన్ ఆవో గౌరవార్థం ఈ టోర్నమెంట్కు నామకరణం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ యువ మహిళా ఫుట్బాల్ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడంలో ఈ ఛాంపియన్ షిప్ కీలక పాత్ర పోషిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఈ ప్రతిష్టాత్మక జాతీయ టోర్నమెంట్ టైర్-1 మ్యాచ్లను అనంతపురంలోని ప్రసిద్ధ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్లో ఎంతో గర్వంగా నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 10 నుండి సెప్టెంబర్ 25 వరకు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో జాతీయ టైటిల్ కోసం 15 రాష్ట్ర జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి హోరాహోరీగా పోటీపడుతున్నాయి: గ్రూప్ ఏ : మణిపూర్, ఛత్తీస్గఢ్, ఉత్తరప్రదేశ్, కేరళ, గ్రూప్ బి : పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, గ్రూప్ సి ఢిల్లీ, గుజరాత్, బీహార్, జార్ఖండ్, గ్రూప్ డి : తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక

**మ్యాన్ మ్యాచ్ అప్డేట్స్:**

ఛత్తీస్గఢ్ వర్సెస్ మణిపూర్ (0-5): డిఫెండింగ్ ఛాంపియన్ మణిపూర్ ఉదయం జరిగిన మ్యాచ్లో ఆధిపత్యం చెలాయించి ఛత్తీస్ గఢ్పై 5-0 తో ఘన విజయం సాధించింది. ఉత్తరప్రదేశ్ వర్సెస్ కేరళ (0-6): మధ్యాహ్నం జరిగిన మ్యాచ్లో కేరళ జట్టు అత్యుత్తమ ఫినిషింగ్, వ్యూహాత్మక ఆటతీరుతో విరుచుకుపడి ఉత్తరప్రదేశ్పై 6-0 తో తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది.ఈ ప్రతిష్టాత్మక జాతీయ చాంపియన్ షిప్ను ఆంధ్రప్రదేశకు తీసుకురావడంలో అధ్యక్షుడు శ్రీ కోటగిరి శ్రీధర్ చూపిన దృష్టి, చొరవ మరియు ఫుట్బాల్ పట్ల ఆయనకున్న అపారమైన అభిరుచి ఎంతగానో ఉపయోగపడ్డాయి. అలాగే ్రాఖీూ కార్యదర్శి శ్రీ డానియల్ ప్రదీప్ సమన్వయం, అనంతపురం జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు దాదా కలందర్ స్థానిక కష్టపడే తత్వంతో ఈ ఈవెంట్ ప్రారంభం ఎంతో సునాయాసంగా జరిగింది.స్థానిక జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, వైద్య సేవలు మరియు =ఋ స్పోర్ట్స్ అందించిన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల మద్దతుతో డాక్టర్ తాలిమెరన్ ఆవో జూనియర్ గర్ల్స్ ఛాంపియన్షిప్ అత్యంత అద్భుతంగా ప్రారంభమైంది. ఇది భారతదేశపు తదుపరి తరం మహిళా ఫుట్బాల్ క్రీడాకారులకు ఒక గొప్ప వేదికను అందిస్తోంది.

# విద్య ఉంది.. ఉద్యోగం ఎక్కడ?

...చదువు--నైపుణ్యం--ఉపాధి మధ్య పెరుగుతున్న అంతరం.

.....యువత భవిష్యత్తుపై ఆందోళన






**(లింగప్రసాద్- సీనియర్ జర్నలిస్ట్, కళ్యాణదుర్గం )**

దేశం వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలోకి అడుగులు వేస్తున్నప్పటికీ, విద్యను ఉపాధితో అనుసంధానించడంలో ఉన్న సవాళ్లు యువత భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకవైపు ఉన్నత విద్యకు ప్రాధాన్యం పెరుగుతుండగా.. మరోవైపు చదువు పూర్తయిన తర్వాత తగిన ఉద్యోగం లభించకపోవడం, నైపుణ్యాలకు సరిపడే అవకాశాలు లేకపోవడం సమస్యగా మారుతోంది. దీంతో విద్యకు ఖర్చు పెరుగుతున్నా.. విద్యకు తగ్గ ఉపాధి అవకాశాలు ఎంతవరకు అందుతున్నాయన్న ప్రశ్న ముందుకు వస్తోంది.

తాజా కేంద్ర ప్రభుత్వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (్రాఖీూ)-2025 ప్రకారం 15--29 ఏళ్ల యువతలో నిరుద్యోగిత రేటు 9.9 శాతంగా ఉంది. గ్రామీణ - మిగతా 3లో

# ఉర్దూ భాష అభివృద్ధికి హామీ.



**గోరంట్ల సెప్టెంబర్ 10 సీమ వార్త** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల పరిధిలోని మోహతారా పద్మావతి సాహిబా సదర్ మదర్సాకు చెందిన విద్యార్థులు "సిరత్-ఉన్-నబీ" అనే ఉర్దూ సెమినార్‌కు హాజరయ్యారు. ఈ సెమినార్లు ఉర్దూ భాషాభివృద్ధికి హామీ ఇస్తాయని, వీటి ద్వారా అధిక సంఖ్యలో విద్యార్థులు భాషకు సంబంధించిన అనేక పుస్తకాలను చదివే అవకాశం పొందుతారని ప్రధానోపాధ్యాయుడు తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కన్వీనర్ శ్రీ ఫిరోజ్ అహ్మద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమానికి శ్రీ మౌలానా షఫియుల్లా సాహిబ్, ప్రభుత్వ ట్రేడర్స్ ఎంఎస్ శ్రీ మెహబూబ్ బాద్షా మరియు టీడీపీ నాయకుడు అజ్మతుల్లా అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యంగా శ్రీ షఫియుల్లా సాహిబ్, విద్యార్థులకు సమకాలీన విద్యతో పాటు మత విద్య కూడా అవసరమని అభిప్రాయపడ్డారు మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి గుణాలను అనుకరించమని వారిని ప్రోత్సహించారు. మరో కార్యక్రమ ప్రాయోజకుడు మరియు ప్రత్యేక అతిథి అయిన శ్రీ మెహబూబ్ బాద్షా మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ ఉండటం చాలా ముఖ్యం అని, అలాగే వారు ఉన్నత విద్యను అభ్యసించి, హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి నైతిక విలువలను అలవర్చుకోవడం కూడా ముఖ్యమని అన్నారు. అంతేకాకుండా, పాఠశాల మైదానంలో ఒక వేదికను నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అజ్మతుల్లా మాట్లాడుతూ, 'నేటి పిల్లలే రేపటి యువత' అని, వారు విద్యను అభ్యసించి ముందుకు సాగాలని, వారి నైతిక విలువలను పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. ఇంకా, పాఠశాలకు ఒక 'ప్రధాన ద్వారం' నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ కన్వీనర్, పాఠశాల ఉర్దూ సహాయకుడు ఫిరోజ్ అహ్మద్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఉర్దూ భాషను అభివృద్ధి చేయడం, ప్రోత్సహించడం మరియు వారిలో మంచి నైతిక విలువలను పెంపొందించడం ఈ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. చివరగా, ఈ సెమినార్ మరియు ప్రసంగాలు, నాత్‌లు, కవితలు, సంభాషణలు మొదలైన వాటిలో పాల్గొన్న విద్యార్థులకు, అలాగే కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరికీ ప్రాయోజకులు శ్రీ మెహబూబ్ బాద్షా చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు మరియు జ్ఞాపికలను ప్రదానం చేశారు. అతిథులకు శాలువాలు మరియు జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులందరి తల్లిదండ్రులు మరియు నగరంలోని ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెంలో...దేవి స్వామి.

....ప్రకృతి వ్యవసాయం, గోశాల, బ్యాంకు సందర్శన.. అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనం



**గోరంట్ల: సెప్టెంబర్ 10 సీమ వార్త** మండలంలోని గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయ ప్రధాన అర్చకులు, శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి రెండు రోజుల పాటు విజయవాడ తాడేపల్లిగూడెం లో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు ప్రాంతాలను సందర్శించి వివిధ అంశాలను పరిశీలించారు.మొదటి రోజు ప్రకృతి వ్యవసాయ విధానాలు, గోశాలను సందర్శించి అక్కడి నిర్వహణ, పశుపోషణ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. రెండో రోజు ఎస్‌వీఎం బ్యాంకును సందర్శించిన అనంతరం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం పొందారు.ఈ పర్యటనలో పుటక శంకర, విజయ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలపై బుక్లెట్ విడుదల



**పులివెందుల సెప్టెంబర్ 10 (సీమ వార్త):** ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన చంద్రబాబు ఆ హామీలను విస్మరించిన నేపథ్యంలో చంద్రబాబు మోసాల పై స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం వెన్నుపోటు పార్టీ వెన్నుపోటు పాలన అన్న అంశంపై వైసీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఒక బుక్లెట్ విడుదల చేశారు. బాబు అమలు చేస్తామన్న హామీలు, సూపర్ - 6, ఆడవాళ్లకు ప్రతి నెల 1500, నిరుద్యోగ భృతి, ౦షలకు 50 ఏళ్లకే పెన్షన్,ఇలాంటి అనేక హామీలు ఇచ్చి ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా వెన్నుపోటు పొడిచాడు అన్నది "వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన" బుక్ లెట్ ని పులివెందుల వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు మున్సిపల్ ఇంచార్జ్ వై.ఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్ గారు మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప , వైఎస్ఆర్సీపీ రాష్ట్ర నూరు బాషా సంఘ అధ్యక్షులు ఓతూరు రసూల్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి, కనకం, కొమ్మెర నాగరాజు, కోళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు అన్నదానం చేసిన రంజిత్ కుమార్



**యాడికి సెప్టెంబర్ 10 ( సీమ వార్త )** రాయల చెరువులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు లయన్స్ క్లబ్ రంజిత్ కుమార్ గురువారం అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా ప్రతి నెల రాయల చెరువు హాస్పిటల్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాడు కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు దేవరాజన్, అప్పయ్య, ఆరోగ్య సిబ్బంది, పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం

**మడకశిర సెప్టెంబర్ 10 సీమ వార్త** మండల పరిధిలోని అయ్యావారిపల్లి లో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై తహసిల్దార్ పూజారి ముకుంద అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమమును వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటు నమోదు, ఓటు వినియోగం వంటి విషయాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పూజారి ముకుందా, ఎన్నికల సిబ్బంది, వీఆర్వో రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



## నిమ్మల శ్రీధర్ ది.....వయస్సు చిన్నది, మనసు పెద్దది.

.....ఏకలవ్య విగ్రహ నిర్మాణం కొరకు....రూ, 2 లక్షల విరాళం

...... టిడిపి నేత నిమ్మల శ్రీధర్ దంపతుల ఔదార్యం.



**గోరంట్ల సెప్టెంబర్ 10 సీమ వార్త** గోరంట్ల పట్టణంలో ఎస్సీ హాస్టల్ దగ్గర మెయిన్ రోడ్డు నందు ఆలిండియా ఎరుకల ఏకలవ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ నిర్మాణం జరుగుచున్నది ఈ విషయంపై వెనుకబడిన వర్గాల జాతి సహాయం చేయాలని మంచి మనసుతో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ ఆదేశాల మేరకు టిడిపి నేత నిమ్మల శ్రీధర్ దంపతులు విగ్రహ నిర్మాణం కొరకు ఆర్థికంగా 2 లక్ష రూపాయలు విరాళము అందజేశారు సంఘ సభ్యులు ఆ దంపతులను పూలమాల శాలవాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ ఉమా శంకర్ జిల్లా అధ్యక్షుడు పి వెంకటాచలపతి జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ టౌన్ ప్రెసిడెంట్ సా కే నరసింహప్ప టౌన్ ఉపాధ్యక్షులు కుళ్ళాయప్ప మండల ఉపాధ్యక్షులు గేజ్జల రమణప్ప మరియు పెద్ద గంగప్ప తదితరులు పాల్గొన్నారు

## డ్రిప్ పరికరాలతో అధిక దిగుబడులు..

ఏపీఎంఐపీ ఎపిడి మురళీమోహన్ రెడ్డి





**పులివెందుల సెప్టెంబర్ 10 ( సీమ వార్త)** రైతులు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న డ్రిప్ పరికరాలను సద్వినియోగం చేసుకుని నీటిని పొదుపు చేయడంతో పాటు అధిక దిగుబడులు సాధించాలని ఏపీఎంఐపీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మురళీమోహన్ రెడ్డి గురువారం రైతులకు సూచించారు.వేముల మండలం లోని పలు గ్రామాలల్లో అలాగే చక్రాయపేట లో ఏర్పాటు చేసిన డ్రిప్ పరికరాలను ఏపీఎంఐపీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మురళీమోహన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏపీఎంఐపీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ 2026--27 ఆర్థిక సంవత్సరానికి మైక్రో ఇరిగేషన్ పథకం కింద డ్రిప్ పరికరాల కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని,నీటి కొరతను అధిగమించేందుకు డ్రిప్ విధానం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడంతో పాటు పంటలకు అవసరమైన మేరకు నీరు అందించడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చన్నారు.ఆధునిక వ్యవసాయంలో ఆటోమేషన్ సదుపాయాలు కీలకంగా మారుతున్నాయని,ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న ఆటోమేషన్ పరికరాలను పొందేందుకు రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఐఏవో యేసునాథరెడ్డి సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేద్దాం... సంక్షేమ పథకాలు అందరికీ అందిద్దాం.

... ఎంపీపీ ప్రమీల మూర్తి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం.

... ముఖ్యఅతిథిగా హాజరైన... రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్.




**గోరంట్ల సెప్టెంబర్ 10 సీమ వార్త** ఎలినో ప్రభావం రాబోతుందని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులు కూటమి పాలకులు సమన్వయంగా ఆ సమస్యను ఎదుర్కొని ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్ అధికారులను కోరారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం ఆఖరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ప్రమీల మూర్తి అధ్యక్షతన ఎంపీడీవో కమల భాయ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వివిధ శాఖల మండల స్థాయి అధికారులు గత మూడు నెలల ప్రగతి నివేదికలను వివరించారు. ప్రభుత్వం నుంచి మంజూరు అవుతున్న సంక్షేమ పథకాల పంపిణీలో అర్హులందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ నెంబర్ డాక్టర్ భాష, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, గోపాల్ రెడ్డి, రవి మోహన్, పాయల రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓజోన్ డే,ఎల్ నినో పై క్విజ్ పోటీలకు అనూహ్య స్పందన



**పులివెందుల సెప్టెంబర్ 10 (సీమ వార్త):** ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 16న నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచంపై ఎల్ నినో ప్రభావం, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు జీవకోటిపై చూపుతున్న ప్రభావం అనే అంశాలపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న క్విజ్ పోటీలకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జేఎన్‌టీయూ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఉద్యానవన కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు ప్రముఖ విద్యావేత్త కృష్ణారెడ్డి క్విజ్ మాస్టర్‌గా వ్యవహరిస్తున్నారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనిత, అధ్యాపకులు ఓబుల్‌రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు ఆరు బృందాలుగా ఏర్పడి ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఓజోన్ పొర భూమిపై జీవరాశులను రక్షించే సహజ కవచమని తెలిపారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం, అసాధారణ వర్షాలు, వరదలు, కరువు పరిస్థితులు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడమే ఈ క్విజ్ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి, పర్యావరణం, వాతావరణ మార్పులు మరియు విపత్తుల నిర్వహణపై అవగాహన కలిగిన యువత సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, భవిష్యత్తు తరాలకు సురక్షితమైన భూమిని అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రథమ, ద్వితీయ విజేత గ్రూప్ లను ప్రకటించారు. గెలుపొందిన విజేతలకు 16 వ తేదీ ఓజోన్ డే రోజున బహుమతులు ప్రదానం చేయనున్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివరాం రెడ్డి, వినోద,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ పురుషోత్తమ రాజు**



**పులివెందుల సెప్టెంబర్ 10 (సీమ వార్త):** ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సిఐ పురుషోత్తమరాజు ప్రజలకు సూచించారు. పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం జిల్లా ఎస్పీ సచికేతన్ ఆదేశాల మేరకు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ సందర్భంగా మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి యాప్ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించే విధానం గురించి వివరించారు. మహిళలు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని, ఓటిపి , బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. చైన్ స్నాచింగ్, మొబైల్ స్నాచింగ్ వంటి నేరాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సి.ఐ. పురుషోత్తం రాజు కోరారు.

## అభివృద్ధికి వైసిపి కౌన్సిలర్లు ఎప్పుడు అడ్డుపడలేదు.

**:-కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు ఆవేదన.**



**పెనుకొండ సెప్టెంబర్ 10 సీమవార్త.** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం లో గురువారం కమీషనర్ సతీష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్ అధ్యక్ష వహించారు.. ఈ సమావేశంలో పలు సమస్యల పైన కౌన్సిలర్లు కమిషనర్ సతీష్ కుమార్ దృష్టికి దృష్టికి తీసుకువచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎప్పుడు అడ్డుపడలేదని అనవసరంగా కొన్ని సోషల్ మీడియాలో కొందరు ఆరోపించడం తగదన్నారు. స్పందించిన కమిషనర్ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి విషయంలో తాము సంతకాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ముందస్తుగా ప్రణాళిక లు చేసి బడ్జెట్ రూపొందించి కౌన్సిల్ సమావేశం లో తీర్మానం చేశారు. అయితే గత రెండు సంవత్సరాల క్రితం పైపులైన్ సంబంధించి రెండు సంవత్సరాలుగా అడుగుతున్న ఇప్పటివరకు అధికారులు బిల్లులు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు పలుమార్లు అడిగినప్పటికీ తొందరలోనే చేస్తామని అధికారులు చెప్తున్నారన్నారు. కోనాపురం రోడ్డు విషయంలో తన సొంత స్థలంలో 40 లక్షలు విలువచేసే స్థలాన్ని తన ఇంటి దగ్గరికి వచ్చి కమిషనర్ అడిగితే కాదనకుండా స్థలం ఇచ్చాను కౌన్సిల్ సమావేశంలో పెట్టి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పి ఎనిమిది నెలల కొనసాగుతున్న పట్టించుకోకుండా దాటు వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలోని జీఐసీ కాలనీలో నీళ్లు వదలిన గంట సేపుకే బంద్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్ సద్దాం,తయుబ్, రఘునాథ్ రెడ్డి, గీతా, భాస్కర్ నాయక్ తదితర కౌన్సిలర్ల పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**యాడికి సెప్టెంబర్ 10 ( సీమ వార్త )** భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని యాడికి రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు యాడికి మండల కేంద్రం లో రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ నెల సెప్టెంబర్ 10వ తేదీ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాముడు విశ్వనాథ్ చలపతి శివయ్య సూరి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్12న జాతీయ లోక్ అదాలత్

**సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు**



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 10 సీమవార్త :** పట్టణంలోని కోర్టులో సెప్టెంబర్ నెల 12వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. రాజీమార్గం ద్వారా పరిష్కారమయ్యే కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించనున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షీ దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ ను పోలీస్ శాఖ, న్యాయవాదులు సమన్వయంతో విజయవంతం చేయాలని వారు కోరారు.

## వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**డి.ఎస్.పి ఏ శ్రీనివాస్**

**డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి**

**విద్యుత్, అగ్నిప్రమాదాల విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి**




**గుంతకల్లు సెప్టెంబర్ 10 సీమా వార్త** గుంతకల్ వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అనంతపురం జిల్లా డీఎస్పీ ఏ శ్రీనివాసులు సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గుంతకల్లు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై పోలీసుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద భద్రతా ప్రమాణాలను పాటించాలని, మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను ముందుగానే పొందాలని సూచించారు. మండపాల కారణంగా రాకపోకలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ వైరింగ్‌ను నిపుణులతో పరిశీలింపజేసి ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు నీరు, ఇసుక బకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. మండపాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని డీఎస్పీ స్పష్టం చేశారు. అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ధ్వని పరికరాలను వినియోగించరాదన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్య నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొనడం, గొడవలకు పాల్పడటం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.వన్‌టౌన్ సీఐ మనోహర్ మాట్లాడుతూ, వినాయక మండపాల నిర్వాహకులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విగ్రహ ప్రతిష్ఠ నుంచి నిమజ్జనం వరకు ప్రతి దశలోనూ నిబంధనలను పాటించాలని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా రహదారులపై రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ మనోహర్ హెచ్చరించారు. పండుగను ప్రతి ఒక్కరూ సోదరభావంతో జరుపుకోవాలని, అన్ని వర్గాల ప్రజలు పరస్పరం సహకరించుకుని గుంతకల్లు పట్టణంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు.ఈ సమావేశంలో టూటౌన్ సీఐ వంశీకృష్ణ, రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, కసాపురం ఎస్ఐ వెంకటస్వామి, వన్‌టౌన్ ఎస్ఐ కళ్యాణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను పరిశీలించిన ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 10 సీమవార్త :** ధర్మవరం డివిజన్ పరిధిలోని , కునుతురు, కనుముక్కల, మేడాపురం గ్రామాల్లో కొనసాగుతున్న రీసర్వే పనులను ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రీసర్వే పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఆర్డీఓ రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలపై గ్రామస్థులు, రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా జాయింట్ ఎల్‌పీఎంల విభజన ప్రక్రియలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, భూమి హక్కులు, విస్తీర్ణం, అనుభవం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా రీసర్వే పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రీసర్వే ప్రక్రియలో రైతుల భూములకు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న రీసర్వే అవకాశాన్ని రైతులు, గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రీసర్వే ఒక మంచి అవకాశం అని, అందువల్ల రైతులు మరియు గ్రామస్థులు సంబంధిత అధికారులకు పూర్తి సహకారం అందించి రీసర్వేను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.రీసర్వే సమయంలో తమ భూములకు సంబంధించిన వివరాలు, హక్కులు లేదా ఇతర సమస్యలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారం పొందేందుకు సహకరించాలని వారు సూచించారు.

## 12వ పిఆర్సి కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

**- యుటిఎఫ్ డిమాండ్**



**ధర్మవరం సెప్టెంబర్ 10 సీమవార్త** :ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సుదీర్ఘకాలంగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న 12వ పిఆర్సి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని, 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు ఆలస్యం అయితే వెంటనే మధ్యంతర భృతి 29 శాతము ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, ధర్మవరం మండల నాయకులు అంజనేయులు , .విజయభాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మండలం యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ధర్మవరం మండలం ఏలు కుంట్ల ఉన్నత పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల నందు 2026 యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా యుటిఎఫ్ నాయకులు పలు పాఠశాలల సందర్శించి సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యుటిఎఫ్ అధ్యయనం , అధ్యాపనం, సామాజిక సామాజిక స్పృహ లక్ష్యాలతో 1974 ఆగస్టు 10వ తేదీన ఏర్పడిన యుటిఎఫ్ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు కొనసాగిస్తూ లక్షకు పైగా సభ్యత్వం ఉన్న ఏకైక ఉద్యోగ ఉపాధ్యాయ సంఘంగా రాష్ట్రంలోనే యూటీఎఫ్ నిలవడం గర్వకారణమని తెలిపారు. కావున యూటీఎఫ్ బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని తెలిపారు.2010 ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయించాలని అదేవిధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**హెడ్మాస్టర్ రామకృష్ణప్పా**



**ధర్మవరం సెప్టెంబర్ 10 సీమవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం విద్యార్థులు అనంతపురం లో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ అండర్ 16 బాలుర విభాగంలో వై.అశోక్ బాబు, జి. సాయి ప్రసాద్ జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు రామకృష్టప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపిక ఆయన విద్యార్థులు శుక్రవారం నుండి మూడు రోజులు పాటు జడ్పీ హై స్కూల్ మార్కాపురం లో జరిగే రాష్ట్రస్తాయి క్రీడలో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర తెలిపారు. ఎంపికైన విద్యార్థుల ను ప్రధానోపాధ్యాయులు, టీచర్లు శ్రీనివాసులు పద్మావతి, లలితమ్మ, రామాంజనేయులు భాస్కర్ రెడ్డి గోవర్ధన్ విశ్వనాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## మహిళా సాధికారత కోసం నిరంతర కృషి,

**మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి, ఆర్డిటి మహిళా సాధికారతడైరెక్టర్ విశాల ఫెర్రర్,**





**తాడిమర్రి సెప్టెంబర్ 10 (సీమ వార్త)** మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆర్ డి టి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శ్రీ ధార్మిక మహిళా కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశాల ఫెర్రర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో ధార్మిక మహిళా కో-ఆపరేటివ్ బ్యాంకులను ఏర్పాటు చేసి రుణాలను మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు. మహిళలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమకు నచ్చిన వ్యాపారాలు చేసుకుని సమాజంలో తగిన గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ధార్మిక మహిళ కో-ఆపరేటివ్ బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొందిన అనేక మంది మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని బలపడ్డారని అన్నారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి మరి కొంతమంది మహిళలకుఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిరంజన్ రెడ్డి, హనుమంతప్ప, ఏటీ ఎల్ నల్లపరెడ్డి, ఎస్టిఎల్ వెంకటేష్, మరియు సీఈఓ లు బ్యాంకు డైరెక్టర్లతోపాటు పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు.

# టైలర్స్ సొసైటీ నూతన అధ్యక్షులు గా నజీర్ అహ్మద్




**పెనుకొండ సెప్టెంబర్ 10 సీమవార్త.** పట్టణంలోని ఆఫీసర్స్ క్లబ్ లో గురువారం రాష్ట్ర టైలర్స్ సొసైటీ అధ్యక్షులు ఆకాశపు స్వామి అధ్యక్షతన టైలర్ సోసైటీ ఎన్నిక నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మాజీ జెడ్ పి టి సి సభ్యులు కోనాపురం ఈశ్వరయ్య పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీ రామ్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ డీవీఎంఎస్ సభ్యులు ఎం.ఎస్. మూర్తి హాజరైనారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని టైలర్లు హాజరై న వారి సమక్షంలో ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోనాపురం ఈశ్వరయ్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న దర్జీలు ఐక్యతగా కొనసాగుతూ ఈ అసోసియేషన్లో సభ్యులుగా సభ్యత్వం ఉంటే ప్రభుత్వ పథకాలకు అర్హులని తెలియజేసినారు.అనంతరం తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీ రాములు యాదవ్ మాట్లాడుతూ పెనుకొండలో మొట్టమొదటిసారిగా టైలర్లు ఒక సంఘంగా ఏర్పాటు చేసుకొని ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని మీ అసోసియేషన్ కి మా వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఇప్పుడే ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం అమలు పరచడానికి దరఖాస్తులు చేసుకుంటున్నందున తమరులో కూడా ఎవరికైనా సొంత ఇండ్లు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసినారు. అదేవిధంగా ఎం . ఎన్.మూర్తి మాట్లాడుతూ దర్జీ వృత్తికి మూల కారకుడైన ముగ్రో అను శాస్త్రవేత్త కుట్టు మిషన్లను మొదటిగా కనిపెట్టడం జరిగిందని వారి వల్లనే ఈనాడు ప్రపంచం నలుమూలల ఈ వృత్తిని కుటుంబ పోషణకు ఉపయోగించుకుంటూ ఉన్నారని తెలియజేసినారు రాష్ట్ర అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన టైలర్ల సొసైటీ మాదేనని దాదాపు 26 జిల్లాల్లో కూడా ఈ అసోసియేషన్ క్రింద పలు సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే నేడు మీ పెనుకొండలో ఈ సొసైటీని ఏర్పాటు చేయడమైందని ఈ సొసైటీ వల్ల పలు లాభాలు ఉన్నాయని అనేక సంక్షేమ పథకాలకు కూడా వర్తిస్తుందని మీరందరూ కూడా ఈ అసోసియేషన్ ద్వారా సభ్యత్వం తీసుకొని ఈ అసోసియేషన్ ని బలోపేతం చేయాలని ఆ దిశగా మీరందరూ కూడా కలిసికట్టుగా చైర్మన్ సహకారంతో ముందుకు పోవాలని తెలియజేశారు. చివరిగా అసోసియేషన్ సభ్యులు టైలర్లు ముఖ్య అతిథులు చైర్మన్ కలిపి సంఘీభావం తెలియజేసి టైలర్లు అసోసియేషన్ వర్ధిల్లాలి అని పిలుపునిచ్చారు.

## తిరుమల తిరుపతి దేవస్థానానికి 500 బస్తాల బియ్యం అందజేత



**మడకశిర సెప్టెంబర్ 10 సీమ వార్త** తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదాన కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం సిరప్రాంతానికి చెందిన క్రిష్టప్ప 500 బస్తాల బియ్యం అందజేసినట్లు బళ్లే కట్ట ఈరన్న తెలిపారు. ప్రతిరోజు వేలాదిమంది తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమంలో భోజన వసతి పొందుతుండటంతో తన వంతుగా శిర ప్రాంతం చంద్ర రైస్ మిల్ యజమాని క్రిష్టప్ప 500 బస్తాల బియ్యాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధర బెట్ట పీఠాధిపతి, రొల్ల మాజీ జెడ్పిటిసి సన్న తిమ్మప్ప, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప, పారిశ్రామిక అధినేత చిత్తయ్య, కర్ణాటక రాష్ట్రం జంగావర డిఎంపి కరియప్ప తదితరులు పాల్గొన్నారు.

## 23 వార్డు లకు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు.



**పెనుకొండ సెప్టెంబర్ 10సీమవార్త.** పురపాలక సంఘంలో 23 వార్డు లకు 28 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఈ డ్రాప్ పోలింగ్ స్టేషన్ లీస్టును విడుదల చేశారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే, ఎంపీ సూచనలు, అభ్యంతరాలు తెలుపుటకు పురపాలక సంఘం, ఆర్డీఓ, పోస్టాఫీస్, సబ్ రిజిస్ట్రేషన్, స్వర్ణ వార్డు తదితర కార్యాలయాలకు పంపడం జరిగిందన్నారు.ఈ పోలింగ్ స్టేషన్లపై సలహాలు, సూచనలు ఇచ్చుటకు 11న(శుక్రవారం)5గంటల లోపు లిఖిత పూర్వకంగా తమ కార్యాలయం లో తెలియ జేయాలన్నారు.

## అన్నా కాంటీన్ ను తనిఖీ చేసిన బీజేపీ నాయకులు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 10 సీమవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన (ధర్మవరం ప్రభుత్వ హాస్పిటల్ ప్రక్కన నున్న) అన్న క్యాంటీన్ ను బుధవారం మధ్యానం బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ శ్రీ అంబటి సతీష్ కుమార్ మరియు ధర్మవరం టౌన్ ప్రెసిడెంట్ జింక చంద్ర శేఖర్ సందర్శించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురుంచి ప్రజలను అడిగి తెలుసున్నారు. అన్నా కాంటీన్ లలో రుచికరమైన భోజనం అందిస్తున్నారని ప్రజలు మెచ్చుకున్నారు. మరొకసారి కూడ కూటమి ప్రభుత్వమే కావాలని ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టౌన్ బీజేపీ మోర్చా ప్రెసిడెంట్ మహేశ్ ప్రజాపతి , ధర్మవరం టౌన్ వైస్ ప్రెసిడెంట్ చెన్న ఆదినారాయణ, శ్రీ సత్య సాయి డిస్ట్రిక్ట్ బిజెపి కిసాన్ మోర్చా ధర్మవరం వైస్ ప్రెసిడెంట్ బూర్గుల వర ప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందేలా చూడాలి



**నల్లమాడ: సెప్టెంబర్10 (సీమ వార్త):** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తహసిల్దార్ కే. మనోజ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ డిటి సాకే అనిల్ తోపాటు తహసిల్దార్ మాట్లాడుతూ... వయోవృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటి వద్దకే రేషన్ అందేలా చేయాలని,ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని వారు సూచించారు.అయితే పాఠశాలలో గడువు ముగిసిన నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయాలను అరికట్టాలని, అలాగే పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందేలా చూడాలని, భోజనం పథకం సక్రమంగా అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలని ప్రధానోపాధ్యాయులకు వారు తెలిపారు.దీంతో అంగనవాడి కేంద్రాల్లో పిల్లలకు మంచి ఆహారం అందించేలా చూడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్ బాబు-2, హెచ్ఎం భాస్కర్ రెడ్డి,ఆశ్రమ పాఠశాల వార్డెన్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, డీలర్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,రెవిన్యూ సిబ్బంది,వెలుగు డిఆర్డిఏ మండల సమైక్య లీడర్ వనజ,తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**- తహసిల్దార్ బి. హనుమంతు**



**అమరాపురం సెప్టెంబర్10 సీమవార్త** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భూముల రీ సర్వే కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని గురువారం తహసిల్దార్ బి హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు, గ్రామ రెవెన్యూ అధికారి బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హనుమంతు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు తమ భూములను రి సర్వే చేయించుకొని తమ భూముల హద్దులను సర్వే అధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు. రైతులు తమ వద్ద ఉన్న భూముల రికార్డులను అధికారులకు అందజేసి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక అని ఆయన తెలిపారు.

## రీ సర్వే పై అవగాహన ర్యాలీ




**మడకశిర సెప్టెంబర్ పది సీమ వార్త** మండల పరిధిలోని వైబి హల్లి గ్రామం నందు గురువారం రీ సర్వే పైన అవగాహన కార్యక్రమాన్ని తహసిల్దార్ పూజారి ముకుంద నిర్వహించడం జరిగింది. ర్యాలీని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , ఆర్ ఎస్ డి టి, మడకశిర ,మండల సర్వేయర్ మడకశిర విఆర్ఓ, వైబి హల్లి, వైబి హల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికునికి చేనేత గుర్తింపు కార్డు మంజూరు చేయండి.. టిడిపి నాయకులు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 10 సీమవార్త :**ఎన్డీఏ ప్రభుత్వం చేనేత కార్మికులకు మంజూరు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు ఎటువంటి షరత్తులు లేకుండా మగ్గమున్న ప్రతి చేనేత కార్మికునికి భేషరత్తుగా చేనేత గుర్తింపు కార్డును మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులతో కలిసి పట్టణ తెదేపా నాయకులు మార్కెట్ యార్డ్ లో గల హ్యాండ్లూమ్ ఏడి అప్పాజీ గతో కలిసి చర్చించారు. తెదేపా నాయకులు ఏడి తో మాట్లాడుతూ మగ్గం ఒకటే ప్రాతిపదికగా తీసుకొని చేనేత కార్మికులకు చేనేత గుర్తింపు కార్డును మంజూరు చేయాలని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆన్లైన్ చేయుటకు మరో 6 రోజుల మాత్రమే గడువు ఉన్నందున పట్టణంలో గల 40 వార్డులలో త్వరితగతిన చేనేత కార్మికులను గుర్తించి, తక్షణమే చేనేత మగ్గం మాత్రమే అర్హతగా తీసుకొని చేనేత గుర్తింపు కార్డు మంజూరు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా హ్యాండ్లూమ్ ఏడి అప్పాజీ,మాట్లాడుతూ పై అధికారులకు విషయాన్ని తెలియజేసి చేనేత గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని తెదేపా నాయకులకు హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో టీచ్ టూల్ కార్యక్రమం



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 10 సీమవార్త :** టీచ్ టూల్ అబ్జర్వేషన్ లో భాగంగా ధర్మారం మండలం శ్రీ గణేష్ మున్సిపల్ ప్రైమరీ మరియు హైస్కూల్లో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను పరిశీలించుటకు జిల్లా టీచ్ టూల్ కోఆర్డినేటర్ వినయ్ మరియు మండల విద్యాశాఖ అధికారి బి.గోపాల్ నాయక్ పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా ఉపాధ్యాయులకు సూచన చేస్తూ శాస్త్రీయ బద్ధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించాలని, బోధించే అంశము పూర్తిగా అర్థం కావాలంటే పాఠం చెబుతూ పాఠం వెనక ఉన్నటువంటి ఎక్సర్సైజులన్నీ సాధన చేపించాలని తెలిపారు.విద్యార్థులకు వారి యొక్క వ్యక్తిగత సామర్థ్యాన్ని బట్టి బోధించాలని, తరగతి గదిలో ఫ్రెండ్లీ గా ఉపాధ్యాయులు వ్యవహరించాలని సూచించారు. టీచ్ టూల్ కార్యక్రమంలో అందర్నీ భాగస్వాములు చేస్తూ సీనియర్ ఉపాధ్యాయులు 29 మందిని ధర్మవరం మండలంలో ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను పరిశీలించుటకు నియమించడం జరిగింది అని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వినయ్ మరియు పి.రాజేశ్వరి దేవి తెలియజేశారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి



**మడకశిర సెప్టెంబర్ 10 సీమ వార్త** నియోజకవర్గ పరిధిలోని ఆగళి మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం నందు గర్భవతుల దినం సందర్భంగా గురువారం ఆగళి మండలం జడ్పీటీసీ ఉమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ తన ఆరోగ్యం గురించి బాగా శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ తెలిపే సూచనలు అనుసరించాలని ఆరోగ్యపరీక్ష కోసం వచ్చివెళ్లే వారు ఆకలితో ఉండకూడదని,తల్లి బిడ్డల ఆరోగ్య చాలా ముఖ్యమని హాస్పిటల్ కు వచ్చి తిరిగి ఎవరు ఆకలితో వెళ్లకూడదని అందరికి దాదాపు 100 మందికి భోజనాల ఏర్పాటు చేశారు. ఇకపై ప్రతి నెల తానే భోజనం ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరిగేపల్లి శ్రీవాస్,మండల కో ఆప్షన్ మెంబర్ శివన్న, మైనారిటీ సంఘం అధ్యక్షుడు సౌకత్ అలీఖాన్,పోస్ట్ రాజు , జయప్ప , ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవోలతో కాదు.. రాజ్యాంగ సవరణతో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించాలి

డి ఎచ్ పి ఎస్

**మడకశిర సెప్టెంబర్ 10 సీమ వార్త** బీసీ ఛాంపియన్ అని చెప్పుకునే ముందు కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డి.హెచ్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు .ఈ సందర్భంగా అయన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయస్థానాల్లో వీగిపోయే జీవోల ద్వారా కాకుండా, రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించి, కూటమి ప్రభుత్వం తనను తాను లి"బీసీ ఛాంపియన్"లిగా ప్రకటించుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి (డి.హెచ్.పి.ఎస్.) డిమాండ్ చేస్తోంది. ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం రిజర్వేషన్లకు సంబంధించిన పరిమితులు, న్యాయపరమైన సవాళ్లు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అనేక రాష్ట్రాల్లో 50 శాతానికి మించి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వాలు జారీ చేసిన జీవోలు న్యాయస్థానాల్లో సవాళ్లను ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. ఈ పరిస్థితి తెలిసినప్పటికీ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవోలు జారీ చేయడం, వాటిని సవాలుచేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించడం పరిపాటిగా మారడం ఆందోళనకరమని డి.హెచ్.పి.ఎస్. పేర్కొంటోంది.కేంద్రంలో కీలక భాగస్వామ్య పక్షంగా ఉన్న రాష్ట్రంలోని కూటమి పార్టీలు తమకు ప్రజలు ఇచ్చిన రాజకీయ బలాన్ని సద్వినియోగం చేసుకునిబీసీలకు శాశ్వతంగా న్యాయపర మైన రక్షణ కల్పించేలా రాజ్యాంగ సవరణ కోసం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదో రాష్ట్రంలోని బీసీ వర్గాల ప్రజలకు సమాధానం చెప్పాలి.సహకార రంగంలో రిజర్వేషన్ల సంగతేంటి? స్థానిక సంస్థలతో పాటు సహకార రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు కల్పించాల్సిన రిజర్వేషన్లను అమలు చేయకుండా, సహకార సంస్థల పాలకవర్గాలను కేవలం కొద్దిమందితో ఏర్పాటు చేస్తూ నియామకాలు చేపడుతున్న ప్రభుత్వ వైఖరిపై కూడా డి.హెచ్.పి.ఎస్. ప్రశ్నిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా లభించాల్సిన ప్రాతినిధ్యాన్ని ఎందుకు అమలు చేయడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలి. బీసీ మహిళలకు సబ్‌కోటా లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతా? చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా లేకపోయినా బేషరతుగా మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న కూటమి పార్టీలు, అదే సమయంలో తమను తాము లి"బీసీ ఛాంపియన్లు"లిగా ప్రకటించుకోవడం సరైన విధానం కాదని డి.హెచ్.పి.ఎస్. స్పష్టం చేస్తోంది.బీసీ వర్గాల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని డిమాండ్ చేస్తున్నాం. డి.హెచ్.పి.ఎస్. ప్రధాన డిమాండ్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌కు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలి. చట్టసభల్లో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా రాజ్యాంగ సవరణ చేపట్టాలి. మహిళా రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా కల్పించాలి. సహకార రంగంలోని ఎస్సీ, ఎస్టీ,



బీసీ, మహిళల రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షాలుగా ఉన్న రాష్ట్రంలోని కూటమి పార్టీలు ఈ అంశాలపై కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. బీసీలకు శాశ్వత న్యాయం కావాలంటే జీవోలు కాదు --- రాజ్యాంగ రక్షణ కావాలి.అప్పుడే "బీసీ ఛాంపియన్" అనే నినాదానికి నిజమైన అర్థం ఉంటుంది. మాటల్లో కాదు.. రాజ్యాంగ సవరణ ద్వారా చేతల్లో చూపించాలి అని తెలిపారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

డీజే డ్యాన్సులు ఆర్కెస్ట్రాలకు నో పర్మిషన్

వినాయక మండపాలలో భద్రత కమిటీలదే భాధ్యత

సి ఐ సురేష్ రెడ్డి, ఎస్ ఐ మహేష్



**టి సుండుపల్లె సెప్టెంబర్ 10 సీమ వార్త** వినాయక చవితి ఉత్సవాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్థు చేసి తప్పని సరిగా అనుమతి పొందాలని సుండుపల్లె సి ఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సుండుపల్లె పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సి ఐ సురేష్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద ఆర్కెస్ట్రాల కు,వినాయక నిమజ్జనం రోజు నిర్వహించుకునే ఊరేగింపులో డి జె లు, ధ్యాన్సుల వంటి వాటికి అనుమతి లేదని తెలిపారు.ఎస్ ఐ మహేష్ మాట్లాడుతూ మండపాల వద్ద కమిటీల సభ్యులు విద్యుత్ లైటింగ్ వద్ద కు ఏర్పాటు చేసే విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తలు తీసుకువాలని తెలిపారు. మండపాలలో భద్రతా భాద్యత కమిటీలదే నని రాత్రి సమయాలలో సభ్యులు కాపలా తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్ ఐ తెలిపారు. సాంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను పండుగ వాతావరణం లో జరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిమజ్జనం రోజు సాయంత్రం ఆరు గంటలకు పూర్తి చేయాలని, నీటి వద్దకు ట్రాక్టర్లలో ఎక్కువమంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమతులను దిక్కరించి డ్యాన్సులు, డి జె లు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీ షీట్ ప్రారంభించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ మహేష్ హెచ్చరించారు.

## బీడుపల్లి సంస్కృతి కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు

ఆస్ట్రియా రైజ్ సంస్థ సహకారంతో అంతర్జాతీయ సదస్సు

డిజిటల్ యుగంలో సైబర్ భద్రత కీలకమన్న నిపుణులు

కెరీర్, స్టార్టప్ అవకాశాలు మెండుగా ఉన్నాయన్న విదేశీ నిపుణులు



**పుట్టపర్తి, సెప్టెంబర్ 10 (సీమవార్త బ్యూరో) :** పుట్టపర్తి సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై అంతర్జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం ఆస్ట్రియాకు చెందిన రిసెర్చ్ ఇండస్ట్రియల్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ (రైజ్) సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రైజ్ సంస్థ సీనియర్ క్రిప్టాలజిస్ట్ డిప్ల. ఇంజి. క్లెమెస్ హ్లౌషెక్, గణిత, ఇన్ఫర్మాటిక్స్ నిపుణులు డా. నిక్లాస్ హెబెస్ట్రైట్-డ్యూసింగ్, కంప్యూటర్ సైన్స్ నిపుణులు ఎన్నో స్టుబ్లర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో వ్యక్తిగత సమాచారం, ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ, పారిశ్రామిక సంస్థల డిజిటల్ వ్యవస్థల రక్షణలో సైబర్ సెక్యూరిటీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలో నిపుణులకు డిమాండ్ ఉందని, విద్యార్థులకు అధిక వేతన ఉద్యోగాలు, పరిశోధన, అంతర్జాతీయ ఇంటర్న్ షిప్ లు, విదేశీ విద్య, స్టార్టప్ అవకాశాలు మెండుగా ఉన్నాయని వివరించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సైబర్ సెక్యూరిటీలో నూతన సాంకేతిక పరిణామాలు, కెరీర్ అవకాశాలపై నిపుణులతో చర్చించారు. అనంతరం విదేశీ నిపుణులను యాజమాన్యం సత్కరించింది. రైజ్ సహకారంతో విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల విద్య, పరిశోధన అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

## కుటుంబ సభ్యుల మధ్యన గుమ్మనూరు ఈషన్ మరియు గుమ్మనూరు విద్య పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్ సెప్టెంబర్ 10 సీమా వార్త** గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు మరియు యువనేత గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గారి ముద్దుల తనయుడు చిరంజీవి ఈశాన్ సాయి మరియు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారి కుమార్తె మరియు పూల నాగరాజు గారి కోడలు విద్యా గారి పుట్టినరోజు సందర్భంగా గుమ్మనూరు మరియు పూల వారి కుటుంబ సభ్యుల మధ్యన ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మనూరు ఫ్యామిలీ మరియు పూల వారి ఫ్యామిలీ చిరంజీవి ఈషన్ సాయికి మరియు విద్యా గారికి కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పూల నాగరాజు గారి కుటుంబ సభ్యులు మరియు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల కు వరం సాయి లోకేష్

రూ.1.21 లక్షల చెక్కు అందజేత



**టి సుండుపల్లి సెప్టెంబరు 10సీమ వార్త** అనారోగ్యంతో చికిత్స పొందిన సుండుపల్లి మండల కేంద్రంలోని కృష్ణానగర్‌కు చెందిన రామొళ్ల వెంకటరమణ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,21,329 ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి లోకేష్ గురువారం అందజేశారు.కొన్ని నెలల క్రితం గుండె సంబంధిత సమస్యతో బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో వెంకటరమణ అత్యవసరంగా గుండె శస్త్రచికిత్స చేయించుకున్నారు. వైద్య ఖర్చులు భరించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందడంతో కుటుంబానికి కొంత ఊరట లభించింది. ఈ సందర్భంగా లబ్ధిదారుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్స సమయంలో సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు రామా శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణాయాదవ్, జగదీష్‌స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాచరాయుడు, గోపాల్‌రాజు, సుబ్బరాజు, వెంకటరామరాజు, కృష్ణానాయక్, వెంకటరమణనాయుడు, నాగమునయ్య, టీడీపీ మైనార్టీ నాయకుడు మెకల్ మహబూబ్‌బాషా, టీడీపీ నాయకులు వెంకటరమణ, చెన్నకేశవ, మాబాషా, వీరమల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్-బంటానహల్ బి.టి. రోడ్డు పనులను పరిశీలించిన అనంతపురం జిల్లా ఆర్ అండ్ బి డి.ఈ. జె. కృష్ణజ్యోతి



**గుంతకల్ సెప్టెంబర్ 10 సీమా వార్త** గుంతకల్ నుండి బంటనహల్ గ్రామం వెళ్లే బి.టి.రోడ్డు నిర్మాణ పనుల పరిశీలనలో భాగంగా రోడ్లు, భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్ డి ఈ,జె. కృష్ణజ్యోతి గురువారం గ్రామాన్ని సందర్శించారు. ?ఈ పర్యటనలో భాగంగా డి.ఈ. కృష్ణజ్యోతి ముందుగా గ్రామంలోని స్థానిక సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై రోడ్డు నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డి.ఈ. మాట్లాడుతూ.ఈ నెల 12వ తేదీన(12.09.2026) గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా రోడ్డు నిర్మాణ పనులకు అధికారికంగా భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. భూమి పూజ పూర్తయిన వెంటనే పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.?ఏళ్ల తరబడి సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తమ కల నెరవేరబోతుండటంతో బంటనహల్ గ్రామ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించిన రూరల్ సీఐ....



**లేపాక్షి సెప్టెంబర్ 10 సీమ వార్త :** లేపాక్షి మండలం బసవన్నపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్ తన ఒప్పో మొబైల్ ఫోన్ పోయిందని, దాని విలువ సుమారు రూ.50,000 ఉంటుందని లేపాక్షి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరిం చిన హిందూపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ వెంటనే స్పందించి, పోలీస్ కానిస్టేబుల్ -3663ను మొబైల్ ఫోన్ ఆచూకీ కను గొనాలనిఆదేశించారు. పోలీసు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, మొబైల్ లొకేషన్ ఆధారంగా పోయిన మొబైల్ ఫోన్ ఆచూకీని గుర్తిం చారు. అనంతరం మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫిర్యాదుదారు అనిల్ కుమార్‌కు అప్పగించారు.పోయిన మొబైల్ ఫోన్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో త్వరితగతిన గుర్తించి బాధితుడికి అందజేసిన హిందూ పురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ పోలీస్ సిబ్బందిని ఉన్నతా ధికారులుఅభినం దించారు.తమ సెల్ ఫోను జాగ్రత్తగా భద్రపరచుకునే విధంగా చూసు కోవాలని ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సిఐ సూచించారు.

## వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకుందాం..

-పలుచోట్ల వినాయక విగ్రహానికి సహాయ సహకా రాలు

- ఎమ్మెల్యే బాలకృష్ణ ఆశీస్సు లతో నిరంతరం సేవలు అందిస్తాం -------- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్

- ఆనంద్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేసిన పలు గ్రామాల ప్రజలు



**లేపాక్షి సెప్టెంబర్ 10 సీమ వార్త:** ఈ నెల 14న వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించుకుని ప్రతి కుటుంబం లోనూ సుఖసం తోషాలు కలగాలని.. భక్తి భావాలతో గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చేంతవరకు భక్తి భావాలతో యువత నిలవాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి లేపాక్షి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తెలిపారు. వినాయక పండగ సందర్భంగా గురువారం లేపాక్షి లోని పలుచోట్ల సహాయ సహకా రాలు అందించినట్లు ఆయన తెలిపారు. లేపాక్షి కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర గణపతికి 41 000, భజన మందిరం దగ్గర 25000, సోమిరెడ్డిపల్లి రెండు విగ్రహాలకు 32,000, గలిబి పల్లి విగ్రహానికి 20000, బీసీ కాలనీకి పూజా కార్యక్రమాలకు 10 వేల రూపాయలు, పాత లేపాక్షి విగ్రహాన్ని పూజా కార్యక్రమాలు 7500, కొర్లపల్లి పూజా కార్యక్రమాల కోసం 5 వేలు విరాళాన్ని అందించారు. అంతే కాకుండా లేపాక్షి పంచాయతీ వ్యాప్తంగా కాకుండా ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ ఆశీస్సులతో మండల వ్యాప్తంగా వినాయక మండ పాల్లో పూజా కార్యక్ర మాలకు పాల్గొంటా మన్నారు. మండల వ్యాప్తంగా పురాతన దేవాలయాలకు నిరుపేద, పిల్లలకు, వైద్య సదుపా యాలకు విద్యా ర్థులకు ,విద్యా సౌకర్యాలు కోసం సహాయ సహకా రాలు అందించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా నిరంతరం సహాయ, సహకా రాలు అందించడం లో ముందుం టామన్నారు. ఈ పండుగను ప్రజలు యువత సుఖసంతో షాలతో జరుపుకొని ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించుకుని లేపాక్షి పేరు ప్రఖ్యా తలను మరింత గౌరవప్రదంగా చూడాలని ఆయన పేర్కొన్నారు..

శుక్రవారం 11 సెప్టెంబర్ 2026
సీమ వార్త

## పలు పనులకు తీర్మానం.



**పెనుకొండ సెప్టెంబర్ 10 సీమవార్త.** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం లో గురువారం కమీషనర్ సతీష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ముందస్తుగా ప్రణాళిక లు చేసి బడ్జెట్ రూపొందించి కౌన్సిల్ సమావేశం లో తీర్మానం చేశారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలోని జీఐసీ కాలనీలో నీళ్లు వదలిన గంట సేపుకే బంద్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కౌన్సిలర్ సుధాకర రెడ్డి మాట్లాడుతూ మడకశిర రహదారిలోని రూ. 40 లక్షలు విలువ చేసే తన స్థలంలో 1.50సెంటు లో రోడ్డు వేసుకొని, ఇంత వరకు కౌన్సిల్ తీర్మానం కాపీ ఇవ్వలేదని వాపోయారు. 8నెలలు అవుతున్నా ఇంత వరకు ఇవ్వలేదని ఎందుకు ఈ వివక్షతని మండిపడ్డారు.అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వైసీపీ కౌన్సిలర్లు మున్సిపాలిటి పరిధిలో ఎక్కడ అభివృద్ధి కి అడ్డు పడలేదన్నారు.కార్యక్రమం లో పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యసాయి తాగునీటి ప్రాజెక్టుకు కోటి రూపాయలు మంజూరు

నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిపై ప్రభుత్వం దృష్టి

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు లేఖ

నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి



**పుట్టపర్తి, సెప్టెంబర్ 10 (సీమవార్త బ్యూరో)** :పుట్టపర్తి నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ సత్యసాయి తాగునీటి ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం రూ.1 కోటి నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, పెండింగ్ నిధులను తక్షణం విడుదల చేయాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం తక్షణం రూ.కోటి నిధులు విడుదల చేసిందన్నారు. నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే సింధూర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. నిధులు మంజూరు కావడంతో స్థానిక ప్రజలు, ప్రాజెక్టు కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

## ధర్మవరం పాలిటెక్నిక్ ఎంబీఏ కు గుర్తింపు పొడిగింపు.. ప్రిన్సిపాల్ సురేష్ బాబు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 10 సీమవార్త :** పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్, ధర్మవరంలోని అన్ని కోర్సులకు ఎంబీఏ అక్రిడిటేషన్ 31-12-2029 వరకు పొడిగించబడినట్లు ఉత్తర్వులు అందాయని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఈ కళాశాలకు జూన్ 2026 వరకు గల ఎన్బీఏ గుర్తింపు ముగిస్తుండటం వలన తిరిగి గుర్తింపు కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. దీనికై ఢిల్లీ నుండి ఉన్నతాధికారులు 28-06-2026వ తేదీన పాలిటెక్నిక్ ను సందర్శించి, అన్ని వసతులు, ఫైళ్లను పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తపరిచారు అని తెలిపారు. దీని ఫలితంగా ఈ కళాశాలకు ఎన్బీఏ గుర్తింపు పొడిగించబడిందని తెలిపారు. దీనికై కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులు అందరికీ ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు డి .. ఒకరికి తీవ్ర గాయం



**లేపాక్షి సెప్టెంబర్10 సీమ వార్త :** లేపాక్షి మండల కేంద్ర సమీపంలోని చైతన్య ఫార్మ్ సమీపాన గురువారం. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడం జరిగింది. సంఘటనలు కొండూరుకు చెందిన ఈశ్వర్ అనే వ్యక్తి ఎడమ కాలు విరిగింది. నాయన పల్లి కి చెందిన అశోక్ స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. తెలిపారు.

## మట్టి విగ్రహాలను పూజించి కాలుష్యాన్ని నియంత్రించండి

'చిన్నారి చేతుల్లో మట్టి గణపతి' కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు

మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు





**పుట్టపర్తి, సెప్టెంబర్ 10 (సీమవార్త బ్యూరో) :**మట్టి గణపతులను పూజించి కాలుష్యాన్ని నియంత్రించాలని పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని చిన్నపల్లె హైస్కూల్లో గురువారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో "చిన్నారి చేతుల్లో మట్టి గణపతి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల జల కాలుష్యం, పర్యావరణానికి జరిగే నష్టాన్ని విద్యార్థులకు వివరించారు. వినాయక చవితి వేడుకల్లో మట్టి విగ్రహాలనే వినియోగించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పరిశీలించి, చక్కగా తయారు చేసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శశికళ, పాఠశాల హెచ్ఎం కె. వెంకటరమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య, మోహన్ కుమార్, మండలి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## గౌరవం పొందడం ఒక బాధ్యత

-- దుర్వినియోగం చేయడం నేరం!




**సోమందేపల్లి సెప్టెంబర్ 10 సీమ వార్త** సమాజంలో హిజ్రా/ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను ప్రజలు గౌరవంతో చూస్తారు. వారి పట్ల గౌరవం, మానవత్వం చూపించడం మన సామాజిక బాధ్యత.అయితే ఇటీవల మండల పరిధిలో కొంతమంది వ్యక్తులు ప్రజలను బెదిరించడం, బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయడం, అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి జుగుప్సాకరమైన సంఘటనలకు పాల్పడినట్లు ఫిర్యాదులు రావడం బాధాకరమన్నారు.గౌరవం పేరుతో భయపెట్టడం కాదుబెదిరింపులతో డబ్బులు వసూలు చేయడం కాదుఅసభ్యకర ప్రవర్తనకు ఎలాంటి సమర్థన లేదు! ప్రజలను బెదిరించడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, అసభ్యకరంగా ప్రవర్తించడం లేదా ఇతరుల గౌరవానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే లిచట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా, పోలీసుల చట్టబద్ధమైన విధుల్లో జోక్యం చేసుకోవడం, కేసుల దర్యాప్తును అడ్డుకునేందుకు బెదిరింపులకు పాల్పడడం కూడా చట్టపరంగా సమర్థనీయం కాదు.లిచట్టం ముందు అందరూ సమానమే.లిఈ చర్యలు ఏదైనా ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని కాదులిచట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడిన వ్యక్తులపై మాత్రమే చట్ట ప్రకారంచర్యలుతీసుకుంటామన్నారు. లిప్రజలు భయపడవద్దు.లిఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించండి. సీసీటీవీ, ఫోటోలు, వీడియోలు వంటి ఆధారాలను భద్రపరచాలన్నారు. గౌరవాన్ని కాపాడుకుందాం -- చట్టాన్ని గౌరవిద్దాం.

## లిక్విడ్ లవ్ ద్వారా రక్తదాత గా నమోదు చేసుకుందాం.




**గోరంట్ల సెప్టెంబర్ 10 సీమ వార్త.** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101 వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశావ్యాప్తంగా రక్తం అవసరమైన వారికోసం లిక్విడ్ లవ్ ద్వారా రిజిస్టర్ చేసుకుని అవసరమైన వారికి రక్తాన్ని ఇవ్వవచ్చు. ఇందులో భాగంగా గోరంట్ల మండలం నుంచి దాదాపు పడి వేల. మందితో రక్తదాతలుగా నమోదు చేసే ప్రక్రియను చేపట్టాలని గోరంట్ల సత్యసాయి భజన మండలి వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ఏ యస్ కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెంపుల లక్ష్మీనారాయణ యస్ పి వి యం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం యస్ ఏ పి యస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ డాక్టర్ సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని భజనమండలి ప్రతినిధులు విజయలక్ష్మి, వెంకటశివారెడ్డి, సత్యసాయి సేవా మండలి కోఆర్డినేటర్ లు చర్చించి రేపటి నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని అన్ని కళాశాలలు, కంపెనీలలో పని చేసే ప్రతి ఒక్కరితోనూ అలాగే ప్రజలతోను రిజిస్ట్రేషన్ చేయించాలని వారి యొక్క లిస్ట్ ద్వారా అవసరమైన వారికి రక్తాన్ని అందించే అవకాశం ఉంటుందని అభిప్రాయాన్ని తెలియజేసారు. వక్తలు మాట్లాడుతూ చాలా మంచి కార్యక్రమం అని సత్యసాయి బాబా ఆశీస్సులతో రక్తం లోటు లేకుండా అవసరమైన వారికి సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిచర్ కార్యక్రమం



**లేపాక్షి సెప్టెంబర్ 10సీమా వార్త :** లేపాక్షి మండలం పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 6, 7వ తరగతులకు చెందిన బాల బాలికలను స్కౌట్స్ అండ్ గైడ్స్ కుటుంబంలోకి ఆత్మీ యంగా స్వాగతించి, స్కౌట్స్ అండ్ గైడ్స్ నియమ నిబంధ నలు, పద్ధతుల ప్రకారం అధికారి కంగా సభ్యులుగా చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సెక్రటరీ ఫణి భూషణ్ , డిఓసి ప్రసన్న తులసి, ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, స్కౌట్ మాస్టర్ అశ్వర్థప్ప, గైడ్ కెప్టెన్ డి.రోజ్ మెర్సీ రాణి హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యా యులందరూ తమ విలువైన సహకా రాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్య క్రమం ద్వారా విద్యా ర్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా భావం, బాధ్యత, ఐక్యత, దేశభక్తి వంటి విలువలను పెంపొందించేందుకు ప్రోత్సాహం లభించింది. ఈ ఇన్వెస్టిచర్ కార్యక్రమం విద్యార్థులకు ఒక మరపురాని, స్ఫూర్తిదాయకమైన అనుభవంగా నిలిచింది. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవల్లో నిర్లక్ష్యం వద్దు.

.... భూ రీ సర్వే పూరోగతి, మ్యుటేషన్ల వేగవంతం వాటిపై రెవెన్యూ సిబ్బందికి సూచనలు.

....గోరంట్ల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన... జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**గోరంట్ల,సెప్టెంబర్,10: సీమ వార్త** శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ గోరంట్ల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించి, అనంతరం రెవెన్యూ సిబ్బంది మరియు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మ్యుటేషన్ల వేగవంతం: ప్రజల నుండి వచ్చిన మ్యుటేషన్ అప్లికేషన్లను ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయకుండా, నిర్దేశిత గడువు లోపు పారదర్శకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పురోగతి: మండలంలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే పురోగతిపై ఆరా తీశారు. సర్వే ప్రక్రియలో సరిహద్దు వివాదాలు లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ఆధారాలతో రికార్డులను సిద్ధం చేయాలని విఆర్ఓలు మరియు సర్వేయర్లకు సూచించారు. రెవెన్యూ సేవల పారదర్శకత: తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల (ప్రజల) సమస్యలను సానుభూతితో విని, పరిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యాలయ రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని హెచ్చరించారు. సిబ్బంది హాజరు ఢ పనితీరు: మండల కార్యాలయ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల తహశీల్దార్ మధు నాయక్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, విఆర్ఓలు, మండల సర్వేయర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం,

అసభ్యకర ప్రవర్తనపై కేసు నమోదు

-- పోలీసులపై ఒత్తిడి, ఆత్మహత్య బెదిరింపులు చేసిన ఘటనపై చట్టపరమైన చర్యలు

**సోమందేపల్లి 10 సీమ వార్త** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం, అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి ఆరోపణలపై కొంతమంది హిజ్రాలు /ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రజల ఫిర్యాదుల మేరకు కొంతమంది వ్యక్తులు ప్రజలను గుంపుగా చుట్టుముట్టి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం, డబ్బులు ఇవ్వక పోతే తమ దుస్తులు తొలగించి అవమానకరంగా ప్రవర్తిస్తామని బెదిరించడం, కొంతమంది వ్యక్తుల వద్ద నుంచి డబ్బులు తీసుకోవడం, బహిరంగ ప్రదేశంలో అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని ఈ సంఘటనలకు సంబంధించి అందుబాటులో ఉన్న సిసిటీవి ఫుటేజీ, ఫోటోలు మరియు ఇతర ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారని తెలిపారు.ఈ మేరకు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న సమయంలో 9 వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో కేసులోని ముద్దాయిలతో సహా సుమారు 15 మంది వ్యక్తులు ముందుగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆసిఫమ్మ అనే వ్యక్తి సుమారు 20 మంది వ్యక్తులతో కొన్ని నాలుగు చక్రాల వాహనాలలో పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చారు. వారు అక్కడ గుంపుగా చేరి రభస చేయడం, పోలీసు సిబ్బందిని దూషించడం, నమోదైన కేసులో చట్టపరమైన చర్యలుకొనసాగించకుండా పోలీసులపై ఒత్తిడి చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు.ఈ సందర్భంగా "కేసులో చర్యలు కొనసాగిస్తే ఆత్మహత్య చేసుకుంటాము" అంటూ పోలీసులను ఒత్తిడికి గురిచేసే విధంగా బెదిరింపులకు పాల్పడ్డారు. వారిలో కొందరు పెట్రోల్ లేదా పెట్రోల్ వంటి దహనశీల ద్రవ పదార్థాన్ని తమపైపోసుకునిలిఆత్మహత్య చేసుకుంటామని బెదిరించడంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం ఆసిఫమ్మ సుమారు ఆరుగురు వ్యక్తులను తన వెంట తీసుకుని అక్కడి నుండి వెళ్లిపోయారు. సంఘటనకు సంబంధించిన ఫుటేజీ, ప్రత్యక్ష సాక్షుల వివరాలు, వాహనాల వివరాలు మరియు ఇతర ఆధారాలనులి పోలీసులు సేకరిస్తున్నారు.పోలీసు విధుల్లో జోక్యం చేసుకోవడం, చట్టపరమైన చర్యలను అడ్డుకునే విధంగా గుంపుగా చేరి ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి అంశాలపై కూడాలివర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.లి భారతీయ న్యాయ సంహితలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు చట్టపరమైన అధికారాన్ని అడ్డుకోవడం లేదా వ్యక్తిని చట్టబద్ధంగా చేయాల్సిన పనిని చేయకుండా/చట్టబద్ధంగా చేయగల పనిని చేయకుండా ఒత్తిడి చేయడం వంటి కామన్ ఆబ్జెక్ట్ తో గుమికూడిన సందర్భాలను చట్ట విరుద్ధమైన విగా పరిగణించే నిబంధనలు ఉన్నాయన్నారు పోలీసులు స్పష్టం చేస్తున్నది ఏమిటంటే: చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పాల్పడే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ఈ చర్యలు ఏదైనా ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని కాకుండా ప్రజలను బెదిరించడం, అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, అసభ్యకర ప్రవర్తన, పోలీసుల చట్టబద్ధమైన విధుల్లో జోక్యం చేసుకోవడం వంటి నిర్దిష్ట చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వ్యక్తులపై మాత్రమే తీసుకోబడుతున్నాయి.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# పెన్షన్ కష్టాలపై మౌనం వీడని ప్రజా సంఘాలు.. పేదల పక్షాన నిలిచేదెవరు?

**సర్వర్ సమస్యలు, తక్కువ గడువుతో పేదలు పడుతున్న ఇబ్బందులపై స్పందించని వైనం**



**తాడిపత్రి, సెప్టెంబర్ 10 సీమ వార్త** : కొత్త పెన్షన్ల కోసం పేదలు, వృద్ధులు, వితంతువులు సచివాలయాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతుంటే.. వారి పక్షాన నిలవాల్సిన ప్రజా సంఘాలు మాత్రం ఇంతవరకు స్పందించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. పేదలకు కొత్త పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి.. దరఖాస్తుకు మాత్రం కేవలం 10 రోజులే గడువు ఇచ్చింది. సెప్టెంబర్ 7 నుంచి 16 వరకే లాస్ట్ డేట్ అని చెప్పడంతో రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా అర్హులైన పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందులోనూ పెన్షన్ కు అప్లై చేయాలంటే క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయడం, సర్టిఫికెట్లకు అప్లై చేస్తే రోజంతా సర్వర్ బిజీ, లింక్ లేదంటూ సచివాలయాల్లో తిప్పడం పేదలను మరింత కంగారు పెడుతోంది. 3 నెలల క్రితం తీసుకున్న ఇన్కమ్ సర్టిఫికెట్లు చెల్లవని, ఫ్రెష్ గా తీసుకురావాలని చెబుతుండటంతో లబ్ధిదారులు మళ్లీ మొదటికి వస్తున్నారు. రోజు కూలీ పనికి పోతేగాని పూట గడవని నిరుపేదలు పనులు మానుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు సచివాలయాల ముందు క్యూ లైన్లలో నిలబడుతున్నారు. వృద్ధులు, వితంతువులు గంటల తరబడి నిలబడలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు.. గడువు మరింత తక్కువ ఈ వారాంతంలో ప్రభుత్వ కార్యాలయాలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. సెప్టెంబర్ 12న రెండో శనివారం, 13న ఆదివారం, 14న వినాయక చవితి పండుగ సందర్భంగా సెలవులు ఉన్నాయి. దీంతో 10 రోజుల గడువులో 3 రోజులు పోతే.. పేదలకు మిగిలేది కేవలం 7 రోజులే. ఇలాంటి సమయంలో పేదలకు అండగా నిలిచి, గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాల్సిన ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో పేదల కోసం అంటూ ముందుకు వచ్చే నాయకులు, సంఘాలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. "పేదలకు పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వానికి మనసు లేదా..? లేక ప్రజా సంఘాలకు ప్రశ్నించే దమ్ము లేదా..?" అని స్థానికులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా సంఘాలు స్పందించి పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నారు.

# ప్రతిష్టకు పర్మిషన్ పక్కా.





**.....అనుమతి లేకుండా వినాయక మండపం పెడితే చర్యలు తప్పవు**

**----ఐదు రోజుల్లోనే నిమజ్జనం.. డీజేలకు అనుమతి లేదు**

**---శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే బైండోవర్‌తో పాటు కేసులు నమోదు**

**---- సీఐ బోయ శేఖర్**

**గోరంట్ల సెప్టెంబర్ 10 సీమ వార్త.** వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని గోరంట్ల సీఐ బోయ శేఖర్ నిర్వాహకులను హెచ్చరించారు. మండపాల ఏర్పాటుకు ముందుగా తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని, అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం గోరంట్ల పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వినాయక మండపాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి తహసీల్దార్ మధు నాయక్, ఎంపీడీవో కమలాబాయి, గ్రామపంచాయతీ అధికారి గురుస్వామి స్థానిక ఎస్ఐలు రామచంద్ర, నిర్మల స్థానిక పోలీస్ సిబ్బందిపోలీస్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశం సీఐ బోయ శేఖర్ మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ముందుగా నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో పాటు, దాని ప్రతిని గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో సమర్పించి అనుమతి పొందాలని సూచించారు. మండపాలు, స్వాగత తోరణాల కారణంగా ప్రధాన రహదారులు, పాదచారుల మార్గాలు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్టాండ్ సర్కిల్, చౌడేశ్వరి ఆలయం, మసీదు సర్కిల్, జియో ఆఫీస్ మలుపు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. వినాయక విగ్రహాల వద్ద డీజేలకు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ధ్వనివర్ధక పరికరాలను నిబంధనలకు లోబడి వినియోగించాలన్నారు. ఏర్పాటు చేసిన విగ్రహాలను ఐదు రోజుల్లోపు తప్పనిసరిగా నిమజ్జనం చేయాలని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ల విషయంలో నిర్వాహకులు స్వయంగా విద్యుత్ తీగలు వేసుకుని ప్రమాదాలకు కారణం కావద్దని, స్థానిక లైన్మెన్లను సంప్రదించి వారి ద్వారా విద్యుత్ సౌకర్యం పొందాలని సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నిమజ్జన ఊరేగింపులో పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణయించిన మార్గం, సమయానికే ఊరేగింపు నిర్వహించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువల వద్ద నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపిల్లలు, ఈత రాని వారిని నీటిలోకి దిగకుండా చూడాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఊరేగింపుల్లో ఆయుధాలు, ప్రమాదకర వస్తువులు తీసుకెళ్లడం, బాణసంచా కాల్చడం, ప్రమాదకర విన్యాసాలు చేయడం పూర్తిగా నిషేధమన్నారు. ఇతర మతాలు, వర్గాల మనోభావాలను దెబ్బతీసే నినాదాలు, పాటలు, ప్రసంగాలు, ప్రదర్శనలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పుకార్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, అలాంటి సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే బైండోవర్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సీఐ బోయ శేఖర్ గట్టిగా హెచ్చరించారు. పండుగను భక్తిశ్రద్ధలతో, పరస్పర సోదరభావం, శాంతి, సామరస్యంతో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు

# వృద్ధుల సమస్యలపై..... ప్రభుత్వాధికారులు మానవత్వంతో వ్యవహరించాలి

**....దిగువ స్థాయి సిబ్బంది విధులు నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేసిన.**

**.....న్యాయవాది హైకోర్టు, బీసీవి శివరామకృష్ణ**



**గోరంట్ల సెప్టెంబర్ 10 సీమ వార్త.** గోరంట్ల మండలం పాలసముద్రంకు చెందిన 80 సంవత్సరాలు వృద్ధుడైన మాల అంజనప్పకు చెందిన కొంత వ్యవసాయ భూమి భేల్ కంపెనీ కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తీసుకోవడం జరిగినది అయితే భూమికి సంబంధించిన సమస్యలు ఉండడం వలన దాదాపు అనేక సంవత్సరాలు భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కారమై భూమికి సంబంధించిన నష్ట పరిహారం వృద్ధుడైన అంజనపుకి ఇవ్వడంలో పై స్థాయి అధికారులు సానుకూలంగా ఉన్న క్రింది సిబ్బంది కాలయాపన చేస్తూ వృద్ధుని ఇబ్బంది పెడుతున్న విషయాన్ని తెలుసుకున్న శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు, బహుజన చైతన్య వేదిక ఈరోజు సంబంధిత మండల తాసిల్దారు గారి కలిసి 80 సంవత్సరాలైనా వృద్ధుడైన అంజినప్ప భూ సమస్యను కోర్టు ద్వారా పరిష్కరించుకొని సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారికి రావలసిన భూ పరిహారాన్ని ఇవ్వడంలో కిందిస్థాయి సిబ్బంది మానవత్వం లేకుండా వృద్ధుడు అనే విషయాన్ని కూడా మర్చిపోయి కాలయాపన చేస్తూ అతనిని ఆఫీసు చుట్టూ తిప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మార్వో గారి దగ్గర కిందిస్థాయి సిబ్బంది వ్యవహార శైలిని తీవ్రంగా ఖండించడమే కాకుండా ఇకమీదట ఎవరి విషయంలో అయినా ఇలా జరిగితే ఉపేక్షించేది లేదని తప్పకుండా ఎవరైతే కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు అటువంటి వారిపై తప్పకుంటే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా శివరామకృష్ణ డిమాండ్ చేయడమే కాకుండా 80 సంవత్సరాలు వృద్ధుడైన అంజినప్ప సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో గారిని డిమాండ్ చేయడం జరిగినది స్పందించిన ఎమ్మార్వో గారు అతని సమస్యను తప్పకుండా మూడు నాలుగు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు రొద్దం బాబు, ఏ డి సి సి బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయ్ ధర్మవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## వాణివీధిలో సమస్యలను పరిష్కరించండి

**..... కదిరి జనసేనపార్టీ నాయకుల డిమాండ్.**



**కదిరి సెప్టెంబర్ 10 సీమ వార్త** జనసేన నాయకులు కదిరి పట్టణంలోని వాణివీధి లో సందర్శించినప్పుడు స్థానిక ప్రజలు పలు సమస్యలను దృష్టికి తీసుకొచ్చారని, వాటి పరిష్కరంలో భాగంగా ఈరోజు జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు చలపతి ఆధ్వర్యంలో జనసేనపార్టీ నాయకులు కదిరి మున్సిపల్ కమిషనర్ ను కలిసి వాణివీధిలో వీధిలైట్లు, కాలువలు క్లీనింగ్ అలాగే గతంలో మంచినీటి కొళాయిని మూసివేసినందువలన దానిని మళ్లీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. దానికి మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ మా సిబ్బందిని పంపి మీరు చెప్పిన సమస్యలు తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజిబాబు, రవికుమార్, ఇర్ఫాన్, రవీంద్ర నాయక్, గంగరాజు, సుదర్శన్, చక్రధర్ బాబు,ముని గోపాల్, సరస్వతి,అశోక్ కుమార్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి భక్తి సేవకుడు రఘు గురుస్వామి మృతి బాధాకరం.....



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 10 (సీమవార్త)**:మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తుడు, గురుస్వామి రఘు ఆకస్మికంగా మృతి చెందడం భక్తులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. గురువారం ఉదయం గుండెనొప్పి రావడంతో అస్వస్థతకు గురైన రఘు స్వామి అకస్మాత్తుగా మృతి చెందినట్లు తెలిసింది.మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోతున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి రఘు స్వామి చేసిన కృషి, సేవలు మరువలేనివని భక్తులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం జరిగితే సనాతన ధర్మం మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందుతాయని ఆయన బలంగా విశ్వసించేవారని తెలిపారు.ఆలయ నిర్మాణానికి పలు ఆటంకాలు ఎదురైనప్పటికీ వాటిని అధిగమిస్తూ ఆలయ నిర్మాణం కోసం అనునిత్యం శ్రమించిన రఘు స్వామి సేవాభావం ఎంతో గొప్పదని భక్తులు గుర్తుచేసుకున్నారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, భక్తులను, దాతలను సమన్వయం చేస్తూ తనవంతు కృషి చేశారని తెలిపారు.అయ్యప్ప స్వామిపై ఉన్న భక్తితో పాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ముందుండే రఘు స్వామి ఆకస్మిక మృతి తమకు తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఆయన మరణవార్త తెలుసుకున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అయ్యప్ప భక్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి పరామర్శించిన నాగిరెడ్డి

**కూకట్పల్లి** : గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి మొన్న గజ్వేల్ నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్ గుండాల చేతిలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెలుసుకున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి ముందుగా నిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్య నారాయణని కలసి వారి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తూముకుంట నర్సారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవ రావు, చందిరి కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, మహేష్ లు పాల్గొన్నారు.

## వెయ్యి రోజులు గడిచినా హామీలు అమలు కాలేదు... ప్రతి ఇంటికి 'బాకీ కార్డు..

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.**

**కూకట్పల్లి** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ప్రభుత్వం ప్రజలకు బా కిపడ్డ కార్డులను రిక్షా పుల్లర్స్ కాలనీ లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 100 రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి అధికారాన్ని అప్పగించారని అన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు, రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే ప్రతి ఇంటికి వెళ్లి 'బాకీ కార్డులు' అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, ఆంజనేయులు ప్రవీణ్ ,విక్రమ్,కిరణ్,రవి,శానప్ప,రాజు,శేఖర్,యాదగిరి,ఆనంద్, వెంకన్న,జగదీష్,చందు, రామ్మూర్తి, శైలజ, కుమార్, నగేష్,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మర్యాద అశోక్ పుట్టినరోజు వేడుకలు...

**కూకట్పల్లి** కూకట్పల్లికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద అశోక్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మర్యాద అశోక్ జన్మదిన సందర్భంగా పలువురు నాయకులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. తులసిరావు, బసవేశ్వర, సిద్ధిరామిరెడ్డి, అంజయ్య, చైతన్య యాదవ్, బొట్టు విష్ణు మహేష్ ,పవన్ నరసింహ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాంబే కాలనీ సొసైటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం...

**కూకట్పల్లి** : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని వాంబే కాలనీ సొసైటీ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన కన్నప్ప రాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని శాలువతో సత్కరించి రాజుకి వారి బృందానికి

## ప్రజల ఆగ్రహంతో....కాంగ్రెస్ పతనం తప్పదు!

**బళ్లారి, సెప్టెంబర్10 సీమవార్త:** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర నాయకత్వంలో లింగసుగూర్‌లో ప్రారంభమై తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగిన పది రోజుల 'బళ్లారి చలో' పాదయాత్ర, గురువారం బళ్లారిలో జరిగిన భారీ బహిరంగ సభతో ముగిసింది.ల ముగింపు సభలో మాట్లాడుతూ, పాదయాత్ర సందర్భంగా రైతులు, కూలీలు, దళితులు మరియు సంచార జాతుల ప్రజలు తమ సమస్యలను నేరుగా తనతో పంచుకున్నారని విజయేంద్ర పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను అర్థం చేసుకోవడానికి ఈ పాదయాత్ర ఒక అవకాశాన్ని కల్పించిందని ఆయన అన్నారు. 15 ఏళ్ల తర్వాత బళ్లారిలో బిజెపి ర్యాలీ: బళ్లారిలో బిజెపి ర్యాలీ నిర్వహించడానికి 15 ఏళ్లు పట్టింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పాదయాత్రలు మరియు ర్యాలీలకు అనుమతి నిరాకరించడం వల్లే తాము పోరాటం చేయాల్సి వచ్చిందని విజయేంద్ర ఆరోపించారు. కల్యాణ కర్ణాటక ప్రాంత అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ఉత్తర కర్ణాటక రైతుల సమస్యలతో పాటు కరువు మరియు సాగునీటి అంశాలను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆయన పేర్కొన్నారు. నవలి రిజర్వాయర్ సమాంతర సాగునీటి ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ఉత్తర కర్ణాటక సమస్యల పరిష్కారం కంటే బిడది టౌన్‌షిప్ మరియు టన్నెల్ పథకాల వంటి ప్రాజెక్టులకు డి.కె. శివకుమార్ ప్రాధాన్యత ఇస్తున్నారని విజయేంద్ర ఆరోపించారు.

**వాల్మీకి కార్పొరేషన్ నిధులను దళితుల అభివృద్ధికి వినియోగించాలి:**

మహర్షి వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌లో రూ.187 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ, ఆ నిధులను తిరిగి రాబట్టి దళిత వర్గాల అభివృద్ధికి వినియోగించాలని విజయేంద్ర డిమాండ్ చేశారు. అలాగే ఎస్‌సిపి-టిఎస్ పి గ్రాంట్ల దుర్వినియోగం జరిగిందని కూడా ఆయన ఆరోపించారు. బి.ఎస్. యడియూరప్ప నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఎస్‌సి,ఎస్‌టి రిజర్వేషన్ల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం కుదించడంపై ఆయన విమర్శలు గుప్పించారు.

రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా ప్రభుత్వ విధానాల వల్ల వక్క పంట సాగుదారులు కష్టాలు ఎదుర్కొంటున్నారని నొక్కి చెప్పారు. గుట్కాపై నిషేధం విధించే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం వక్క సాగుదారుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు, ఎందుకంటే అటువంటి చర్య వారిపై ప్రతికూల ప్రభావం చూపవచ్చునన్నారు

ప్రతి నియోజకవర్గానికి రహదారి అభివృద్ధి కోసం రూ.200 కోట్లు కేటాయించాలి:

రాష్ట్రంలోని 224 మంది ఎమ్మెల్యేల తరపున మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి కోసం రూ.200 కోట్లు కేటాయించాలని విజయేంద్ర డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న డ్రగ్ మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. కరువు సహాయక చర్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై నిందలు వేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి పదవిని ఆశించే ముందు డీకే శివకుమార్ తనను తాను రాజకీయ నాయకుడిగా కాకుండా వ్యాపారవేత్తగా అభివర్ణించుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, అటువంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీని అధిష్టించవచ్చా అని విజయేంద్ర ప్రశ్నించారు.

'భారత్ జోడో' యాత్ర పేరుతో కాంగ్రెస్ ఒక "ప్రహసనం" ఆడుతోందని ఆరోపించిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవ ద్వారా ప్రజలను ఏకం చేసే దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలు నిర్ణయించుకున్నారు: 'బళ్లారి చలో' పాదయాత్రలో కనిపించిన ప్రజా మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న విస్తృత ఆగ్రహానికి అద్దం పడుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని విజయేంద్ర ధీమా వ్యక్తం చేశారు. 'వందేమాతరం' గీతాలాపనను కేవలం రెండు చరణాలకు పరిమితం చేస్తూ మంత్రివర్గంలో చర్చించి ఉత్తర్వులు జారీ చేయడంపై కూడా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. 2001 నుండి ముఖ్యమంత్రిగా మరియు 2014 నుండి ప్రధానమంత్రిగా దాదాపు 25 ఏళ్లపాటు ప్రజా సేవ చేస్తున్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని ఆయన నొక్కి చెప్పారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే సంకల్పంతో మోదీ పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

బీజేపీ నాయకుడు నితిన్ నబిన్ నాయకత్వంలో సెప్టెంబర్17 నుండి ఒక నెల రోజుల పాటు 'సేవ సంకల్ప' కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు విజయేంద్ర ప్రకటించారు; ప్రజలకు మరియు దేశానికి సేవ చేయాలనే నిబద్ధతతో బీజేపీ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ నారాయణస్వామి, మాజీ మంత్రి బి శ్రీరాములు, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి తదితర నాయకులు ప్రసంగించారు. సభకు భారీగ సంఖ్యలు కార్యకర్తలు తరలి వచ్చారు. బళ్లారి జిల్లాలోని వివిధ తాలూకాల నుంచే కాకుండా పొరుగున గల విజయనగర, దావణగేరే, చిత్రదుర్గ జిల్లాల నుంచి కూడా బిజెపికి చెందిన నాయకులు, పదాధికారులు తరలివచ్చారు.

## తెలంగాణ సాధన ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ పాత్ర కీలకం

**నకిలీ జేఏసీల పట్ల అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం**

**హైదరాబాద్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రైస్తవుల పక్షాన నిలిచి పోరాడిన ఏకైక సంస్థ 'తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ' మాత్రమేనని ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అప్పటి ప్రధాన జేఏసీ నేతలు ప్రొఫెసర్ కోదండరాం, శ్రీనివాస్ గౌడ్, దేవి వరప్రసాద్, అద్దంకి దయాకర్, మల్లెపల్లి లక్ష్మయ్య, స్వామి గౌడ్ తదితరులతో కలిసి క్రిస్టియన్ జేఏసీ చురుకైన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పది జిల్లాల్లో అనేక బహిరంగ సభలు, రాస్తారోకోలు, ధూంధాం వంటి ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆవిర్భావం వరకు నిరంతరం పోరాడామని తెలిపారు. అయితే, ఉద్యమ చరిత్ర లేని కొందరు వ్యక్తులు ప్రస్తుతం కొత్తగా 'తెలంగాణ జేఏసీ' పేరిట తెరపైకి వస్తున్నారని, సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. నాటి ఉద్యమంలో క్రిస్టియన్ల తరఫున నిలిచింది తమ సంస్థ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్యామ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల సారయ్య, చిలుకూరి రత్నరాజ్, ఖమ్మం ప్రసాద్, స్టీఫెన్, లుదియా పద్మతో పాటు కరీంనగర్ జిల్లా చైర్మన్ డి. జాన్, జాషువా, బి.ఎ. పాల్, ఉదయ్ కుమార్, సామ్యూల్ రాజ్, బాబన్న, జోసెఫ్ అబ్రహం, శైలేష్, జ్ఞానేందర్, రమేష్, ముప్పిడి వెంకటేష్, జి. భాను, విశాల్ కుమార్, సురేందర్, బాలరాజ్, నోవా, తదితరులు పాల్గొని ఉద్యమాన్ని ముందుండి నడిపించారని ఆయన పేర్కొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**

**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయాలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు.

# విద్య ఉంది.. ఉద్యోగం ఎక్కడ?

-మొదటిపేజీ తరువాయి

యువతలో 8.3 శాతం ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 13.6 శాతంగా నమోదైంది. యువతలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కోసం పోటీ తీవ్రంగా ఉన్న పరిస్థితిని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

చదువు పెరిగినా.. ఉద్యోగం సవాలే

అధికారిక గణాంకాల ప్రకారం 2025లో మాధ్యమిక విద్య లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన 15 ఏళ పైబడిన వారిలో నిరుద్యోగిత 6.5 శాతంగా ఉంది. 2024లో నమోదైన 7 శాతంతో పోలిస్తే ఇది తగ్గినప్పటికీ, విద్యావంతుల ఉపాధి సమస్య పూర్తిగా పరిష్కారమైనట్లు భావించలేమని నిపుణుల విశ్లేషణలు సూచిస్తున్నాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఌూ) కూడా భారతదేశంలో యువతలో విద్యా స్థాయి పెరుగుతున్నప్పటికీ, వారి విద్యా అర్హతలకు సరిపోయే ఉపాధి అవకాశాల సృష్టి అంత వేగంగా జరగడం లేదని తన ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024లో పేర్కొంది. నైపుణ్యాలు, ఉద్యోగానికి అవసరమైన సామర్థ్యాల మధ్య అంతరం కూడా సమస్యగా ఉందని నివేదిక విశ్లేషించింది.

**ప్రభుత్వ, ప్రైవేటు విద్య మధ్య అంతరం:-**

దేశంలో విద్యా ప్రాప్తి విస్తరించినప్పటికీ, విద్యా నాణ్యతలో సమానత్వం ఇంకా ప్రధాన సవాలుగానే ఉంది. ాూజు=-2024 ప్రకారం గ్రామీణ భారతదేశంలో పాఠశాలల్లో చేరిక రేట్లు 6--14 ఏళ్ల వయసులో 98.1 శాతంగా ఉన్నాయి. అయితే చదవడం, గణితం వంటి ప్రాథమిక సామర్థ్యాల్లో విద్యార్థుల మధ్య ఇంకా తేడాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన స్థాయిలు మెరుగుపడుతున్నప్పటికీ, ప్రైవేటు పాఠశాలలతో వ్యత్యాసం పూర్తిగా తొలగిపోలేదని నివేదిక వెల్లడించింది. అందువల్ల పిల్లలను పాఠశాలలో చేర్పించడం మాత్రమే కాదు.. వారు ఏం నేర్చుకుంటున్నారు, ఆ విద్య భవిష్యత్తులో వారికి ఏ నైపుణ్యాలను అందిస్తోంది అన్నదే కీలకం.

**డిగ్రీ నుంచి ఉద్యోగం వరకు.. మారాల్సిన దారి:-**

సాంప్రదాయ విద్యా విధానంలో డిగ్రీ, పీజీ, పరిశోధన వంటి విద్యార్హతలు సాధించడం మాత్రమే విజయానికి మార్గంగా భావించే పరిస్థితి నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ సామర్థ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలు, వృత్తి విద్య వంటి అంశాలను విద్యలో మరింత బలంగా అనుసంధానించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగాన్నే లక్ష్యంగా పెట్టుకునే పరిస్థితి కూడా మారాలి. ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామిక రంగం, చిన్నతరహా పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు, సేవా రంగం, స్టార్టప్‌లు, స్థానిక ఉపాధి అవకాశాలకు ప్రోత్సాహం పెరగాలి.

**యువతలో నిరాశ పెరగకుండా చర్యలు అవసరం**

చదువు పూర్తయినా ఉపాధి దొరకకపోవడం యువతలో నిరాశకు కారణమయ్యే అవకాశం ఉంది. ఉపాధి అవకాశాలు లేకపోవడం కేవలం వ్యక్తిగత ఆర్థిక సమస్య మాత్రమే కాదు.. కుటుంబ ఆర్థిక పరిస్థితి, సామాజిక స్థిరత్వం, యువత భవిష్యత్తు వంటి అంశాలపైనా ప్రభావం చూపే సమస్య అందుకే విద్యా వ్యవస్థను ఉపాధి మార్కెట్‌తో అనుసంధానం చేయడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇవ్వడం, గ్రామీణ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం, స్వయం ఉపాధికి ఆర్థిక మరియు సాంకేతిక సహకారం అందించడం అత్యవసరం.

**మానవ వనరులే దేశానికి అసలైన సంపద:-**

భారతదేశానికి విస్తారమైన యువ జనాభా ఒక గొప్ప అవకాశమైతే, వారికి నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, గౌరవప్రదమైన ఉపాధి కల్పించడం పెద్ద బాధ్యత. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యా విధానం కూడా అదే వేగంతో మారాల్సిన అవసరం ఉంది. విద్య కేవలం సర్టిఫికెట్ కోసం కాకుండా.. జీవితానికి ఉపయోగపడే జ్ఞానం, నైపుణ్యం, ఉపాధి కల్పించే సాధనంగా మారాలి. యువతకు అవకాశాలు కల్పిస్తేనే జనాభా శక్తి ఆర్థిక శక్తిగా మారుతుంది. లేకపోతే అదే జనాభా ఒత్తిడిగా మారే ప్రమాదం ఉంటుంది. అందుకే దేశం ముందుకు సాగాలంటే విద్యా నాణ్యత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, పారిశ్రామికాభివృద్ధి అనే నాలుగు అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలి. యువతకు చదువు మాత్రమే కాదు.. చదువుకు తగ్గ భవిష్యత్తు కూడా కావాలి.

# కరువు ప్రాంతాలకు.... నీళ్లు ఇస్తేనే నాకు హ్యాపీహ్యాపీ..!!

-మొదటిపేజీ తరువాయి

జరుగుతుంది... ఇది చాలా కీలకం. సమస్యను దాచిపెడితే పెద్దది అవుతుంది... ఓపెన్‌గా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు... ప్రజలు మెచ్చే సుపరిపాలన కావాలి. శాఖలు పోటీ పడాలి. జిల్లాలు పోటీ పడాలి. సెక్రటరీలు పోటీ పడాలి, కలెక్టర్లు పోటీ పడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ షేర్ చేసుకుందాం...బెస్ట్ పాలసీలు అమలు చేద్దాం. వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర."అని ముఖ్యమంత్రి అన్నారు.

**టీమ్ సక్సెస్‌తోనే అభివృద్ధి**

"ఈసారి లీడర్షిప్ అంశంపై కలెక్టర్ల సదస్సులో ప్రత్యేకంగా చర్చించాలి. కొన్ని చోట్ల లీడర్షిప్ లోపం ఉంది. ఉద్యోగుల సామర్థ్యం పెంపు కోసం వివిధ కోర్సులు కూడా నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకూ 1.50 కోట్ల కోర్సులను సామర్థ్యాలను పెంచేందుకు నిర్వహించాం. డీప్ టెక్ గవర్నెన్స్ ఉంటే అనూహ్యమైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీని వినియోగించడం ద్వారా డేటా లేక్, అవేర్ లాంటి వ్యవస్థలతో నిర్ణయాల్లో వేగం పెరగాలి... సేవల్లో నాణ్యత పెంచాలి. గతంలో 50 ఏళ్లలో చేసే అభివృద్ధిని ఇప్పుడు 10-15 ఏళ్లలోనే సాధించేందుకు ఆస్కారం ఉంది. మనకు వనరులు ఉన్నాయి. టెక్నాలజీ అందుబాటులో ఉంది. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా 27 నెలల్లో రాష్ట్ర ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టాం. రూ.1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. రాయలసీమ రైజింగ్, కోస్తాంధ్ర భవిష్యత్ కొత్త పుంతలు, ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు పేరిట ప్రగతి కార్యక్రమాలు చేపట్టాం. హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్ -1, పోలవరం ఎడమ కాలువ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టులు పూర్తిచేశాం. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికల్లా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తి చేసి గుంటూరు, విజయవాడకు రాజధానిని కనెక్ట్ చేశాం. ఎకనామిక్ టైమ్స్ పత్రిక సీఈఓ టూ వాటర్‌మాన్ అంటూ కథనం రాసింది. సంతోషం కలిగింది. గ్లోబల్ డ్రీమ్ కేబినెట్లో నా పేరు వచ్చినప్పుడు, సీఈఓ సీఎం అన్నప్పుడు కూడా నేను ఇంత ఆనందించలేదు. రాష్ట్రంలోని భౌగోళిక అసమానతల కారణంగా కొన్ని ప్రాంతాల్లో నీటి ఒత్తిడి ఉంది... దానిని సరిచేస్తూ నీటిని ఆయా ప్రాంతాలకు నీటిని ఇవ్వగలిగితే కలిగే సంతోషం వేరు. గోదావరి- కావేరీ- మహానది- గంగా లాంటి నదులు అనుసంధానమై వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే భారత అభివృద్ధి అన్ స్టాపబుల్. ఈ నీటి భద్రత, సంరక్షణా చర్యల్ని గుర్తించి వాటర్ మాన్ గా పేరు పెట్టినందుకు సంతోషంగా ఉంది. 36 ప్రాజెక్టులు చేపట్టేందుకు క్యాలెండర్ కూడా ఇచ్చాం. వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత అందరి మీద ఉంది. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం అధికారుల తోడ్పాటుతో ఈ విజయాలను సాధించగలిగాం. ఇప్పటి దాకా సాధించిన ఏ ఒక్కరి వల్లో సాధ్యం కాలేదు.. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు.. ఇలా అందరి వల్ల సాధ్యమైంది.. ఈ విజయం టీమ్ సక్సెస్." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**అవకాశాలను అన్ లాక్ చేయండి... అభివృద్ధి సాధించండి**

"మనకు ఉన్న అవకాశాలను అన్‌లాక్ చేయగలిగాం. ప్రతి శాఖలోనూ సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రతి జిల్లాలోనూ 25 టాప్ ప్రాజెక్టులను గుర్తించాలి... నియోజకవర్గానికి 10-15 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి అభివృద్ధి చేయాలి. జిల్లాల్లో గ్రోత్ ఇంజన్లను గుర్తించి దానికి అనుగుణంగా సంపద, ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి. కోనసీమ కొబ్బరికి, వరికి ఫేమస్ కానీ ఇప్పుడు ఆదాయంలో వెనుకపడింది. నూతన ఆదాయ మార్గాల్ని అన్వేషించాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ఏలూరు జిల్లా ఇప్పుడు అత్యుత్తమ జిల్లాగా మారింది. అందుకే అవకాశాలను అన్ లాక్ చేయాలని పదేపదే చెబుతున్నాను. ప్రతిస్పందించే పాలన ద్వారా సుపరిపాలన అందించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలవాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారంపై సత్వరం స్పందించాలి. జిల్లా కలెక్టర్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి... మంచి జ్ఞాపకాలను మిగుల్చుకోవాలి. మా హయాంలో పలానా జిల్లాలో ఈ పని చేశామని ప్రతి కలెక్టర్ గర్వంగా చెప్పుకునేలా పనిచేయాలి. రియాక్టివ్ గవర్నెన్స్ కంటే ప్రో యాక్టివ్ గవర్నెన్స్ ఉండాలి. ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయంటే అంటే అభివృద్ధి-పాలన పెండింగ్ లో ఉన్నట్టే. ప్రభుత్వ సేవలు సక్రమంగా అందినప్పుడే ప్రజల నుంచి సానుకూల స్పందన ఉంటుంది. నాకు పరిపాలన కంటే సుపరిపాలన ముఖ్యం. మంత్రులు, అధికారులు, కలెక్టర్లు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో.. అభివృద్ధి సాధించే విషయంలో పోటీ పడాలి."అని ముఖ్యమంత్రి వివరించారు.

**నెలవారీ నివేదికలతో అభివృద్ధి ప్రయాణం**

"ప్రతి నెలా ఆర్థిక నివేదికను విడుదల చేసి ఎప్పటికప్పుడు లక్ష్యాలను బేరీజు వేసుకుంటున్నాం. ప్రతి మూడు నెలలకూ జీఎస్డీపీని కూడా లెక్కించి ప్రగతిలో ఎక్కడ ఉన్నామో చూస్తున్నాం. 2022-23 బేస్ ఇయర్ గా ప్రస్తుత ధరలకు అనుగుణంగా 13.44 శాతం వృద్ధి రేటు నమోదైంది. తయారీ రంగంలోనూ అభివృద్ధి నమోదు అయ్యింది. జీఎస్టీ వసూళ్లు కూడా గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.25,450 కోట్ల మేర పెరిగాయి. రెవెన్యూ శాఖలో సంస్కరణల్ని అమలు చేస్తున్నాం. 120 ఏళ్ల నాటి భూ సమస్యల్ని కూడా పరిష్కరిస్తున్నాం. 1908 నుంచి అమలాపురంలో గ్రౌండ్ రెంట్ భూముల విషయంలో నిర్ణయం తీసుకుని 1,416 మందికి పట్టాలు ఇచ్చాం. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేసే బాధ్యత మనందరిది. పాలన అంటే గుడ్డిగా పనిచేయటం కాదు. వినూత్న ఆలోచనలు చేయాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలి. బెస్ట్ పాలసీలు తెచ్చి ప్రభుత్వ సేవలను సులభతరం చేయాలి. కొత్త ఆలోచన- కొత్త ఆవిష్కరణలతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రస్తుతం 13.44 శాతం వృద్ధి నమోదైంది. దీనిని 15 శాతం దిశగా తీసుకెళ్దాం." అని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

**ఇద్దరు మహిళా అధికారులకు సీఎం ప్రశంసలు**

"కొందరు వ్యక్తులు ఫేక్ ప్రచారంతో సమస్యలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వేగంగా స్పందిస్తే దానికి కౌంటర్ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. సరైన సమయంలో స్పందించకపోతే ఆ శిక్ష ప్రభుత్వానికి పడుతుంది. కొందరు రాజకీయాలు చేస్తూ తప్పు దోవ పట్టించే ప్రయత్నం జరుగుతోంది. డీఎస్సీ-2025లో ఎక్కడా తప్పు జరగలేదు. స్పోర్ట్స్ కోటాలో నిబంధనల ప్రకారమే ఉద్యోగాలిచ్చాం. కానీ కొందరు అదే పనిగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. దీనిపై ఇద్దరు మహిళా అధికారులు చక్కగా స్పందించి కౌంటర్ ఇచ్చారు... వారిని అభినందిస్తున్నా. ఉద్యోగాలు వచ్చిన ఉపాధ్యాయులు కొండారెడ్డి బురుజు, విజయవాడ అంబేద్కర్ విగ్రహం, విశాఖ బీచ్ రోడ్డులో ఆరోపణలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. దుష్ప్రచారం ఆపకపోతే వారి పార్టీని బంగాళాఖాతంలో కలుపుతామని నినదించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో మార్కెట్టులోకి వచ్చిన జే బ్రాండ్ మద్యం వల్ల 30 వేల మంది చనిపోయారు. వారి ఆరోగ్యం కూడా దెబ్బతింది. కల్తీ బ్రాండ్లన్నీ రద్దు చేసి పారదర్శకంగా విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. విద్యుత్ టారిఫ్ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేస్తున్నాం. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో కారణంగా నీటి భద్రత ఓ సవాలుగా మారింది. 54 శాతం లోటు వర్షపాతం ఈసారి రాష్ట్రంలో నమోదైంది. గతేడాది ఇదే సమయానికి రిజర్వాయర్లలో 85 శాతం నీటి నిల్వలు ఉంటే ఈసారి మాత్రం 57 శాతం మాత్రమే ఉన్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పోలవరం లాంటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన జల్ జీవన్ లాంటి మిషన్ను గత ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోలేదు. అవి చేసి ఉంటే నీటి భద్రతకు ఆస్కారం ఉండేది. ప్రతీ ఇంటికీ కుళాయి ద్వారా నీరివ్వగలిగే వాళ్లం. తాగు నీటి సరఫరా విషయంలో ఎలాంటి రాజీ లేదు. పీఎండీఎస్, ప్రకృతి సేద్యం ద్వారా ప్రతీ ఎకరానూ సాగులోకి తీసుకురావాలి. సంక్షోభంలోనే కలెక్టర్ల నాయకత్వం వెలుగు చూడాలి."అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సీఈఓ టు వాటర్ మ్యాన్**

ఎకనమిక్ టైమ్స్ లో వచ్చిన వాటర్ మ్యాన్ ఆర్టికల్ గురించి కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. సాగునీటి రంగంలో సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందిస్తూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..."నీటి వనరుల రంగంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సాధించిన విజయాలను దేశం గుర్తించింది. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల గురించి వివిధ రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది. ఈ నిశ్శబ్ద పురోగతి వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారు. మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్సులోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. అందుకే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వగలిగాం. ఉమ్మడి రాష్ట్రంలో ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ టెక్నాలజీని తీసుకువచ్చి రాష్ట్రంలో అమలు చేశాం. గతంలో రూ.16 మీటరు డ్రిప్ పైప్ ఖరీదు. ఇప్పుడు 30 ఏళ్ల ద్రవ్యోల్బణం తర్వాత రూ.1.60 పైసలకే దొరుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో డ్రిప్ ద్వారా చేసిన సాగు, సృష్టించిన సంపదే దీనికి ఉదాహరణ. పట్టిసీమ ప్రాజెక్టును కొందరు వ్యతిరేకించారు. కానీ ఆదే ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకూ 500 టీఎంసీల నీటిని తరలించగలిగాం. ప్రకాశం బ్యారేజీని 200 సార్లు ఇప్పటి వరకూ నింపగలిగాం. డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టించిన నిశ్శబ్ద నీటి ప్రయాణాన్ని రాష్ట్ర ప్రజలు, దేశం కూడా గుర్తించింది. రైతుల గురించి సీఎం పడుతున్న నిరంతర తపనను ఎకనమిక్ టైమ్స్ పత్రిక వాటర్ మాన్ గా ఆయన్ను కీర్తిస్తూ కథనం రాసింది. ఇది సీఎం సాధించిన విజయం.. ముఖ్యమంత్రి విజయంలో ఏపీ అభివృద్ధి ఉంది." అని మంత్రి అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.